

8వ పేజీలో...

## నేడు ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 02, డిసెంబర్ 2024 16 పేజీలు



## చెల్పాక, ఐలాపూర్ అటవీ ప్రాంతంలో..

# భారీ ఎన్‌కౌంటర్

ఏడుగురు మావోయిస్టులు మృతి

మృతుల్లో మావోయిస్టు కీలక నేతలు

బద్రు మధు ఇల్లందు నర్సంపేట ఏరియా కమిటీ సభ్యులు

**చర్ల, డిసెంబర్ 01, ప్రభాతవార్త**

నేటి నుండి ప్రారంభం కానున్న పిఎల్ జిఏ ( పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ) వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని సన్నద్ధం అయిన మావోయిస్టులకు పిలుగులాంటి వార్త నిరుత్సహానికి గురిచేసింది.ఉద్యమ ప్రస్థానం ఒడిదొడుకులు నిత్యం ఎదురౌతున్నప్పటికీ ఇటీవల జరిగిన భద్రాద్రి కొత్తగూడెం ములుగు జిల్లాలో జరిగిన రెండు ఎన్ కౌంటర్లలో పదమూడు మంది సహచరులను కోల్పోయి విషాదంలో వారోత్సవాల సంబరాలకు సంసిద్ధం అయ్యారు..పోలీసుల దూకుడు..మావోయిస్టుల కట్టడికి పోలీసులు దూకుడు పదర్శిస్తున్నారు.

## మావోయిస్టు వారోత్సవాల వేళ పోలీసుల దూకుడు

2వ పేజీలో...

రెండు నెలల వ్యవధిలో రెండు భారీ ఎన్ కౌంటర్లు జరిగాయి.ఆయా ఎన్ కౌంటర్లలో పదమూడు మంది నక్సల్స్ చనిపొవడం గమనార్హం ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని పెనుగోడు కాలనీ ఇన్ఫార్మర్ నెపంతో ఉయికా అర్జున్



8వ పేజీలో...

## పాడి పశువుల పెంపకానికి

# చేయూత

**బూర్గంపహాడ్ ,డిసెంబర్ 1,ప్రభాతవార్త:**

పాడి పశువుల పెంపకానికి మరింత చేయూతను అందిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. ఆదివారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో పివి నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయల జాతీయ సేవా పథకంలో భాగంగా పశు వైద్య శిబిరాన్ని కలెక్టర్ ఆదివారం ప్రారంభించారు.

## దడ పుట్టిస్తున్న తుఫాన్

# హెచ్చరికలు...!

సాగర్ ఆయకట్టు పరిధిలో ఇంకా 40 శాతం పూర్తికాని వరి కోతలు

రోడ్లపై ఆరబోసిన వేలాది టన్నుల ధాన్యం



9వ పేజీలో...

## సత్తుపల్లిలో

# ఘోర రోడ్డు ప్రమాదం

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరు మృతి

క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి డిసెంబర్ 1 ప్రభాతవార్త**

సత్తుపల్లి మండలంలో ఆదివారం ఉదయం గుర్తు తెలియని వాహనం డీ కొట్టడంతో రోడ్డు ప్రమాదం లో ఇద్దరు మృతి చెందిన సంఘటన జరిగింది పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సత్తుపల్లి కిష్టారం గ్రామాల సమీపంలో సింగరేణి వద్ద ద్విచక్ర వాహనంపై తిరుపతి దైవదర్శనానికి వెళ్తున్న ఓ కుటుంబాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వాహనంపై వెళ్తున్న బాలుడు యశ్వత (4) అక్కడకక్కడే మృతిచెందగా తండ్రి రాజు తీవ్ర గాయాలయ్యాయి మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన ఈ కుటుంబం దైవదర్శనానికి ద్విచక్ర వాహనంపై

2వ పేజీలో...



## చెల్పాక, ఐలాపూర్ అటవీ ప్రాంతంలో.. భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి..)

రమేష్ లను హత్యచేసి సంచలనం కలిగించారు.హత్యా సంఘటన పొలీసు అధికారులు నిఘా వర్గాల కళ్లుకప్పి మండల కేంద్రంలోకి వచ్చి సంఘటను పాల్పడటంతో అప్పటి నుండి నిఘాను మరింత కట్టుదిట్టం చేసి మవోల కదలికలపై తమ వేగుల ద్వారా సమాచారం రాబట్టుకొని గుట్టుగా ఒక్కసారిగా వారి స్థావరంపై గురిపెట్టి ప్రతికారం తీర్చుకున్నారు.పెనుగోలు కాలనీ ఘటన జరిగిన తొమ్మిదిరోజులలో వ్యవధిలో ప్రతిదాడి చెయ్యడంతో మరోసారి దూకుడు ప్రదర్శించారు.కాగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజాపాలన అందిస్తామని ఎటువంటి ఎన్ కౌంటర్లకు అస్కారం ఉండదని ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి అన్న సందర్భాలు ఉన్నాయని పలుమార్లు మావోయిస్టులు గుర్తుచేసుకున్నారు.తీరా ఎన్నికలు ముగిసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కేంద్రానికి తలొగ్గి మావోలపై ఉక్కుపాదం మోపుతుందని మావోయిస్టు రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలల కాలంలో రెండు భారీ ఎన్ కౌంటర్లు జరిగాయి.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం జరిగిన ఎన్ కౌంటర్లలో మణుగూరు పాల్వంచ ఏరియా కమిటీకి చెందిన ఆరుగురు మావోయిస్టులు మృతిచెందగా తాజాగా ములుగు జిల్లా చెల్పాక ఐలాపూర్ అటవి ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో ఇల్లందు నర్సంపేట ఏరియా కమిటి సభ్యులు ఏడుగురు మావోయిస్టు మృతిచెందారు.మృతుల వివరాలుమావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏరియా కమిటీ కార్యదర్శి కుర్సం మంగు ఆలియాస్ భద్రు ఆలియాస్ పాపన్న మారో డివిజన్ కమిటి సభ్యుడు ఈగోలపు మల్లయ్య ఆలియాస్ మధు ( ఏటూరు నాగారం మహదేవ్ పూర్ ) ఏరియా కమిటీ సభ్యుడు ) ఉన్నాడు.మరో ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు ముస్సాకి దేవాల్ ఆలియాస్ కరుణాకర్ ముస్సాకి జమున పార్టీ సభ్యులు జైసింగ్ కిషోర్ కామేష్ లు ఉన్నారు.అడవిలో ఆందోళ నేటి నుండి ప్రారంభం అయిన మావోయిస్టు వారోత్సవాల జరుగుతుండగా మారోవైపు మావోల కంచుకోట లాంటి ప్రాంతాలు కొండపల్లి జీడిపల్లి గ్రామాలలో నిర్మిస్తున్న బేస్ క్యాంపు రక్షణ కోసం భారీ ఎత్తున డిఆర్జీ మహిళా కమాండోలు పెద్ద ఎత్తున అడవిబాట పట్టాయి మావోయిస్టులే లక్షంగా చేసుకొని సెర్చ్ ఆపరేషన్ ముమ్మరం చేసారు.సుమారు రెండువేల మందికి పైగా బలగాలు అడవిలో చెట్టుకొకరు చొచ్చుపోతున్నారు.మునుపెన్నడూ చూడని బలగాల రాకతో కొండపల్లి తిమ్మిరాల జీడిపల్లి కవురుగట్ట తదితర ప్రాంతాల ప్రజలు తీవ్రభయాందోళన చెందితున్నట్లు తెలిసింది.ఎటునుండి ఏం వార్త వినాల్సి వస్తుందో అన్న ఆందోళన అటవి ప్రాంత గ్రామాల ప్రజల్లో నెలకొంది.గస్తీ ముమ్మరం...పిఎల్ జిప వారోత్సల వేళ చత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతమైన చర్లలో పొలీసులు గస్తీని ముమ్మరం చేసారు.వారపు సంతపై ప్రత్యేక దృష్టిసారించారు.సంత మాటున మావోలు మైదాన ప్రాంతానికి చేరుకొని అలజడులు ఏమైన సృష్టించ వచ్చున్న అనుమానంతో సంతకు వచ్చే ఆదివాసీలను ఆపి తణికీలు చేసారు.అనుమానితులను ప్రశ్నించి వదిలేసారు.రాత్రి సమయంలో ప్రధాన వీధులతోపాటు సరిహద్దు ప్రాంతాలపై నిఘా వేసారు...

## సత్తుపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

వస్తుండగా సింగరేణి మహాలక్ష్మి క్యాంపు కార్యాలయానికి సమీపానికి రాగానే గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది రాజుకు తీవ్ర గాయాలు అవటంతో ఆయన్ను కుటుంబీకులను సత్తుపల్లి ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాస్పటల్ కెళ్ళి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఎమ్మెల్యే దంపతులు సూచించారు అదేవిధంగా సింగరేణి సమీపంలోనే మరో రోడ్డు ప్రమాదం లో కల్లూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన గొల్లమందల రామకృష్ణ ప్రమాదంలో మృతి చెందాడు ఆదివారం సత్తుపల్లి కిష్టారం గ్రామాల సమీపంలో సింగరేణి ప్రాంతం వద్ద జరిగిన ఈ రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృత్యువాత గురాటంతో జగనాధపురం మరియు నారాయణపురం గ్రామాల్లో మృతుల కుటుంబాల్లో విషాద ఛాయలో అలముకున్నాయి ఈ ప్రమాదాల్లో తల్లి కూతురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు ఎస్సై పి రఘు మృతదేహాలను పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నారు

## భద్రాద్రి దేవస్థానంలో ఘనంగా ప్రజాపాలన -ప్రజా విజయోత్సవాలు

**-ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్నదే విజయోత్సవాల ఉద్దేశ్యం**

**-దేవస్థాన కార్యనిర్వహణాధికారి రమాదేవి**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు ప్రజాపాలన, ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా దేవస్థాన ప్రాంగణంలోని గోశాలలో గోవులకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ప్రత్యేక పూజలు జరిపి కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా వేదపారాయణం, స్వామి వారికి సువర్ణ పుష్పాలతో సహస్ర నామార్చన, సాయంత్రం దేవస్థానం ఆవరణంలోని చిత్రకూట మండపంలో దేవస్థాన



స్థానాచార్యులు కే.ఈ. స్థలశాయి ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. అనంతరం స్థానిక కూచిపూడి గురువులైన కొండలరావు శిష్యబృందంచే రామదాసు కీర్తనలు, నృత్య కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. అదేవిధంగా స్థానిక నృత్య గురువులు వరలక్ష్మి శిష్య బృందం చేసిన నృత్యప్రదర్శన నేత్రానందంగా జరిగింది. సాయంత్రం విద్యుత్‌కాంతుల అలంకరణలో దేవస్థానం అంతా దేదీప్యమానంగా వెలుగొందింది. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి రమాదేవి మాట్లాడుతూ ... ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం రాబోయే రోజుల్లో ప్రజలకు ప్రభుత్వం మెరుగైన పాలన అందించాలని, రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడి పంటలతో, ఆయురారోగాలతో విరాజిల్లడానికి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన యంత్రాంగం పాల్గొన్నారు.

## భక్తజన సంద్రంగా కల్పవృక్ష సాలగ్రామ నారసింహుని సన్నిధి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం సమీపంలో గల కల్పవృక్ష సాలగ్రామ నారసింహుని సన్నిధికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఇక్కడ మనస్సులో తమ కోరికలను జపించుకుంటూ ముడుపు కడితే కోరిక కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ తరుణంలో కార్తీకమాసం, ఆదివారం అమావాస్యను పురస్కరించుకుని మహిళ గల కల్పవృక్ష నారసింహుడిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. గోమాతల చుట్టూ స్వామి వారి మండపం చుట్టూ ప్రదక్షణలు గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వామి డా.కృష్ణచైతన్య స్వామి ఆధ్వర్యంలో 11 మంది అర్చకబృందం మండప ప్రాంగణంలో గోపూజ, మహాలక్ష్మి హోమం, సుదర్శన, ఆయుష్మ, నారసింహా హోమాలను నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనేకమంది దంతపలు హోమం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హోమాల్లో పాల్గొన్న దంపతులు డా.కృష్ణచైతన్యస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించిన కొబ్బరికాయ ముడుపు, సాలగ్రామ అభిషేకానికి వినియోగించిన నీళ్ళను అందజేశారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 5వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి నారసింహా స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.



## భద్రాద్రి రామయ్యకు వెండి వస్తువులు వితరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి ఆదివారం అనంతపురంకు చెందిన సుబ్బారావు దంపతులు రూ.లక్ష విలువ గల వెండి వస్తువులను వితరణ చేశారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసి ముందుగా ఈ వస్తువులను దేవస్థాన పర్యవేక్షకుడు కత్తి శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## భద్రాచలంకు చేరుకున్న పాదయాత్ర

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

గ్రేటర్ విశాఖ 69 వ వార్డు కార్పొరేటర్, మాజీ ఎంబీసీ చైర్మన్ కాకి గోవింద రెడ్డి చేపట్టిన భద్రాచలం పాదయాత్రలో భాగంగా ఆదివారం గమ్యస్థానం చేరుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని 2023లో అక్రమంగా అరెస్టు చేసి జైలులో పెట్టినందున ఆయన సురక్షితంగా విడుదలై మరల ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అయితే నాస్వగ్రామం విశాఖ జిల్లా తుంగ్లాం గ్రామం నుండి భద్రాచలం వరకు పాదయాత్రగా వెళ్లి శ్రీరాముల వారిని దర్శించుకుంటానని కాకి గోవింద రెడ్డి మొక్కుకున్నారు. ఆ మొక్కును 20.11.2024న శ్రీరాముని జన్మ నక్షత్రం అయిన పునర్వసు నక్షత్రం రోజు ఉదయం 6:45 నిమిషాలకు ప్రారంభించగా 01.12.2024 న సాయంత్రం కు పాదయాత్ర విజయవంతంగా ముగిసింది.




ఈ పాదయాత్ర సుమారు 12 రోజుల పాటు 370 కిలోమీటర్ల మేర విజయవంతంగా కొనసాగింది.ఈ పాదయాత్రలో వివిధ జిల్లాల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ప్రజలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, జనసేనా కార్యకర్తలు, రామ భక్తులు, తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం నాయకులు స్వాగతం పలికారు. ఈ పాదయాత్రలో ఆయనతో పాటు నాయకులు, కార్యకర్తలు, మరో 30 మంది పాదయాత్రలో పాల్గొన్నారు.

## నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి వెంకటేశ్వర్లు డిమాండ్**

చర్ల, ప్రభాతవార్త :

భవన నిర్మాణ కార్మికుల సమస్యలుపరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం మధ్యాహ్నం స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద గుంజి మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన చర్ల మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి 30 లక్షల మంది నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి బోర్డును కార్మిక సంఘాల నాయకులతో నిర్మించి కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు నేర్పుల మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రస్తుతం అందిస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ వాటికి అమలు చేయడానికి అదనపు నిధులను కేటాయించి, మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఆయన కోరారు. భవిష్యత్తులో సంక్షేమ బోర్డును ప్రైవేటుపరం చేసే ఆలోచన విరమించుకొని కార్మికుల సంక్షేమం కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాటుపడాలని ఆయన కోరారు. కార్మికులను కార్మిక నాయకులను చైతన్యవంతం చేసి ప్రజా పోరాటాలకు సిద్ధం చేసేందుకు ఈనెల 4, 5 తేదీలలో పాల్వంచలో జరగనున్న రాష్ట్రస్థాయి రాజకీయ సైతాంతిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఆర్లగడ్డ తాతాజీ ,సిపిఐ మండల కార్యదర్శి రూప పోతయ్య, యూనియన్ నాయకులు సాయిల తిరుపతి, అనిల్, రాంబాబు, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో ఘనంగా అపూర్వ సమ్మేళనం..
## 'మిలాన్ 2024' పేర నిర్వహణ
## అలరించిన పూర్వ విద్యార్థులు



**కూసుమంచి, డిసెంబర్ 1 (ప్రభాతవార్త) :**
పాలేరు నవోదయ విద్యాలయంలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం 1994 నుంచి 2006 వరకు విద్యాలయంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంత చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇప్పటివరకు నవోదయలో



చదివిన విద్యార్థులు దేశం మొత్తంలో వివిధ రంగాలలో స్థిరపడి రాణిస్తున్నారని వారన్నారు. ఈ సందర్భంగా విద్యాలయం ప్రిన్సిపాల్ కే శ్రీనివాసులు, పూర్వ విద్యార్థులు ముందుండి నడిపించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మొదటినుంచి పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గత జ్ఞాపాకాలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతిఒక్కరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ మురళి, మాధవరావు, కే రవి, పూర్వ విద్యార్థులు రెండు వందల మంది పాల్గొన్నారు.

## పుల్లయ్య బంజర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిలిచిన నీరు



**కల్లూరు, డిసెంబర్ 01, ప్రభాతవార్త**
తుఫాన్ ప్రభావంతో వాతావరణం చల్లబడి మండలంలో కురుస్తున్న చిరు వర్షాలకు గాను మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో నీరు నిలవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శివాలయం ఐకెపి సెంటర్ పుల్లయ్య బంజర్‌లో ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి కురిసిన చిన్నపాటి వర్షంతో అక్కడక్కడ ధాన్యం బస్తాలు తడిచిపోయాయి. అధికారులు వెంటనే ధాన్యం తడవకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

**కొత్తగూడెం, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:**
రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం జిల్లాలో పర్యటించనున్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమాలలో హాజరుకానున్నారు.

## నేడు ప్రజావాణి రద్దు

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:**
కేంద్ర డిజాస్టర్ టీం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటించినందున జిల్లా అధికారులందరూ అందుబాటులో ఉండరని, సోమవారం జరిగే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు ఎవరూ కలెక్టరేట్‌కు రావొద్దని సూచించారు.

## మాలల సింహగర్జన బహిరంగ సభకు హైదరాబాద్ తరలిన మాల మహానాడు మండల నాయకత్వం..



**చంద్రుగొండ ప్రభాతవార్త**
మండలంలోని ఆదివారం హైదరాబాదులో జరిగే మాలల సింహగర్జన బహిరంగ సభను తరలి వెళ్లుచున్న నాయకులు ముందుగా



చంద్రుగొండ లో అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు మండల అధ్యక్షులు బడుగు శంకర్, దాసరి రామారావు, ఎల్లయ్య, రాములు, నాగరాజ్, మంగయ్య పూలమాలలు వేసి అనంతరం జెండా ఊపి బస్సులు ప్రారంభించారు. ఈ సందర్భంగా బడుగు శంకర్ మాట్లాడుతూ బిజెపి మతోన్మాద కుట్రతో, రాజ్యాంగాన్ని రద్దు పరచడం కోసం గట్టి ప్రయత్నం చేస్తుందని అందులో భాగంగానే క్రిమిలేయర్, క్రిస్టియన్లకు రిజర్వేషన్లు కల్పనపై అనేక అంశాలు పెడుతున్నారని, షెడ్యూల్డ్ కులాల జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలి అని, ప్రవైట్ రంగంలో రిజర్వేషన్లు కొనసాగించాలని, భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 341 కొనసాగించాలని వారు అన్నారు. ఈ బహిరంగ సభలో మాలలకు జరుగుతున్న అన్యాయాలను బహిరంగ సభలో చర్చిస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో విజయరావు, సీతయ్య, తలారి వెంకటి, రామారావు, బడుగు సీతారాములు, రాజారావు బాలకృష్ణ, రామకృష్ణ, మధు, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

*- లంకాసాగర్ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్. కిరణ్‌కుమార్*



**పెనుబల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త**
ప్రతి ఒక్కరూ ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని లంకాసాగర్ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్. కిరణ్‌కుమార్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రమైన జట్పీఎస్ఎస్ పెనుబల్లి నుండి వీఎం. బంజర్ రింగ్ సెంటర్ వరకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి, ఎయిడ్స్ గురించి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీహెచ్. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఎయిడ్స్‌పై అపోహలు వద్దు అని, అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లంకాసాగర్ పీహెచ్‌సి సిబ్బంది హెచ్ఈఓ శ్రీనివాస్, పీహెచ్ఎన్. సుగుణదేవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఆరోగ్య పర్యవేక్షకులు బి. నాగేశ్వరరావు, ఎంఈఓ, ఎంపిహెచ్ఏ కరీముల్లా, రవి, ఎఎన్ఎంలు మంగతాయారు, నాగమణి, బేగం, రాణి, కృష్ణకుమారి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన మండల విద్యాశాఖ అధికారి

**బూర్గంపహాడ్, డిసెంబర్ 1,ప్రభాతవార్త:**
బూర్గం పహాడ్ మండల పరిధిలోని సందేళ్ల రామాపురం ప్రాథమిక పాఠశాల శనివారం మండల విద్యాశాఖ అధికారి సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థులు ప్రగతి ని పరిశీలించారు . మధ్యాహ్న భోజనం సక్రమంగా పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని మొక్కల పెంపకాన్ని పరిశీలించారు . పాఠశాల బాధ్యులు ఉపాధ్యాయులు మాన్ సింగ్ కు పలు సలహాలు సూచనలు అందజేశారు.

# నేరాలు-దారుణాలు

## ప్రజా హక్కుల ఉద్యమాలకు శంకరన్న కేరాఫ్ అడ్రస్

**గుండాల, ప్రభాతవార్త:**



విప్లవ, ప్రజా హక్కుల పోరాటాలకు న్యాయవాది చల్లా శంకరన్న ఇల్లు కేరాఫ్ అడ్రస్ అని రైతుకూలి పోరాట సమితి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం చిరునవ్వుతో పలకరించే శంకరన్న ఇక లేడని వాపోయారు. హార్ట్, బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించాడు అని తెలిపారు. శంకరన్న ఖమ్మం కోర్ట్ సీనియర్ న్యాయవాది. నిరంతర అధ్యయనశీలి. ఎంతోమంది అజ్ఞాత దళ నాయకులను ఎన్కౌంటర్లు కాకుండా రక్షించడంలో ప్రముఖ పాత్ర పోషించాడని పేర్కొన్నారు. ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే ఎంతో మంది విప్లవకారులకు ఆదర్శ యోధుడిగా. నిస్వార్థ విప్లవ న్యాయవాది చల్లా శంకరన్నకు ప్రజలు, ప్రముఖులు, విప్లవ నాయకులు విప్లవ జోహార్లు తెలిపారు. జీవించినంత కాలం ప్రజలను, ప్రజా ఉద్యమాలకు తన ఇంటిని విప్లవ కార్యకర్తలకు నిలయం చేశాడని అన్నం పెట్టి, ఆశ్రయం కల్పించేవాడిని. ఎంతటి నిర్బంధ కాలంలో అయిన భయపడకుండా విప్లవ పార్టీ కార్యకర్తల కేసులు వాదించే వాడని తెలిపారు. శంకరన్న లేకపోవడం విప్లవ, ప్రజా ఉద్యమలు పెద్ద దిక్కును కోల్పోవడమే అని ప్రముఖులు పేర్కొన్నారు. శంకరన్నకు రైతు కూలీ పోరాట సమితి నాయకులు చిన్న రాజన్న, అరున, కుమార్ , బచ్చల రామన్న, రామ్మూర్తి, భూపాల్ తదితరులు విప్లవ జోహార్లు పేలిపారు.

## ఇల్లందు కమ్మ సంఘ అధ్యక్షులుగా రవీందర్ నాథ్

**ఇల్లందు, డిసెంబర్1, ప్రభాతవార్త :**




ఇల్లందు కమ్మ మహాజన సంఘం అధ్యక్షులుగా ఉప్పుగండ్ల రవీందర్ నాథ్ ను ఏకగ్రీవంగా అనుకున్నారు. ఆదివారం ఇల్లందులో జరిగిన ఆ సంఘ సమావేశంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రవీందర్ నాథ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించి సంఘ అభివృద్ధి కోసం పని చేస్తానని అన్నారు. సంఘ సభ్యులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా ఆళ్ల నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శిగా కొమ్మినేని రమేష్, కోశాధికారిగా జవ్వాజి వేణు ప్రసాద్, సహాయ కార్యదర్శిగా గుజర్లపూడి రాంబాబు, ప్రచార కార్యదర్శిగా దుద్దుకూరి సుమంతులు ఉన్నారు. గౌరవ అధ్యక్షుడిగా చాగంటి కృష్ణమూర్తి, గౌరవ సలహాదారులుగా మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటీ వెంకటేశ్వరరావు, నామ సుధాకర్, మాదినేని శ్రీనివాస్, నేలవెల్లి నరసింహారావు, అద్వకేట్ నాగండ్ల మల్లికార్జున్, నూతలపాటి వెంకటేశ్వర్లు ను ఎన్నుకున్నారు.

## మిట్టపల్లిలో చోరీ

**తల్లాడ, డిసెంబర్ 01, ప్రభాతవార్త**
మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామంలో శనివారం రాత్రి ఇంట్లో దొంగలు ప్రవేశించి రూ. 40 వేలు దొంగలు చోరికి పాల్పడ్డారు. ముప్వా నరసింహారావు అనే వ్యక్తి ఇంట్లో కూలీ డబ్బులు రూ. 40 వేలు నిల్వ ఉండగా రాత్రి గం. 10.00ల సమయంలోనే చోరీకి పాల్పడినట్లు తెలిసింది. ఇంట్లో డబ్బులున్న విషయం కూలీలకు మాత్రమే తెలుసునని, ఈ మేరకు పోలీస్‌లు కూలీలను కూడా విచారించినట్లు తెలిసింది. ఈ మేరకు సీఐ ఎన్. సాగర్, ఎస్సై బి. కొండలరావులు నరసింహారావు ఇంటిని పరిశీలించారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

**పెనుబల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త**



ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మండల పరిధిలోని కుప్పెనకుం ట్ల గ్రామానికి చెందిన పడిగల సత్యనారాయణ (47) ఆదివారం బహిర్భూమికి కుప్పెనకుంట్ల చెరువు వద్దకి వెళ్ళి ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి మృతిచెందాడు. సత్యనారాయణ వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నాడు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ ఘటనతో కుప్పెనకుంట్ల గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.




# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

*చర్ల, డిసెంబర్ 01 (ప్రభాతవార్త) :* బిఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త నాయకులు కృషిచేయ్యాలని పార్టీ తరుపున గెలిచిన తెల్లం కాంగ్రెస్ లోకి వెళ్లి సాధించింది ఏమీలేదని ఆయనకు ప్రజలే తగిన సమయంలో బుద్ధి చెప్పుతారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు.ఆదివారం చర్లలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం బిఆర్ ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.తొలుత తాలిపేరు బ్రిడ్జి దగ్గర నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ అనంతరం జరిగిన సమావేశంలో పార్టీ నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే




ప్రజాపాలన అందిస్తామన్న పాలకులు ప్రజా వ్యతిరేఖ కార్యక్రమాలు చేపడుతూ ప్రజా విశ్వాసాన్ని కోల్పోయారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక నియంతలా పాలన సాగిస్తున్నారని పరిపాలన ఎలా చెయ్యాలో కేసిఆర్ చూసి నేర్చుకోవాలని సూచించారు.అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంఎల్సీ తాత మధు మాట్లాడుతూ .. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంకావాలని, తెల్లం వెంకట్రావు బిఆర్ఎస్ పార్టీ తరుపున గెలిచి పార్టీకే వెన్నుపోటు పొడిచారని, ఆయన పదవి ఎంతోకాలం ఉండదని, మాజీ ఎంఎల్ఏ అవ్వడం ఖాయం అని, కాస్తా లేటు అయినా ఎన్నికలు తప్పవని జోష్యం చెప్పారు. అనంతరం పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, పార్టీ స్టేట్ సెక్రటరీ ఎన్.ఎన్ రాజు, జిల్లా మహిళా నాయకులు తపస్వి సీనియర్ నాయకులు సోయం రాజారావు తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో చింత నాగబాబు, సయ్యద్ అజీజ్, ఈర్ని కృష్ణ మోహన్, పోలిన రాములు, సీతాపతి రాజు, సూర్యనారాయణ రాజు, జోగిరాజు, నాతిని రాము, కాకి అనిల్, తుర్రం రవి, పంజా రాజు, పోలిన రామచంద్రరావు, కాట్రగడ్డ కృష్ణ, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :* దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం ఫీడర్‌పై సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ మోహన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నర్సాపురం ఫీడర్ మరమ్మత్తుల దృష్ట్యా సోమవారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు విద్యుత్‌శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గిరిజన దర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

*భద్రాచలం, ప్రభాతవార్త :*



సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి

**-సిఐటియు కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :* భద్రాచలంలోని సిఐటియు కార్యాలయం లో ఆదివారం జరిగిన మార్బుల్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ముఖ్య అతిథిగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత అనేక సంవత్సరాలుగా పోరాటాల ద్వారా సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పక్కదారి పట్టిస్తున్నాయని ఆరోపించారు. కార్మిక సంక్షేమ నిధులను సక్రమంగా కార్మికులకు అందజేసే దాంట్లో లోపాలు జరుగుతున్నాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో అనేక మంది కార్మికులు వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ కార్డులు పొందలేకపోతున్నారని అన్నారు. లేబర్ ఆఫీసర్లకు గతంలో లాగా సరైన అధికారాలు లేకపోవడం వలన కేవలం పేరుకు నామమాత్రంగానే లేబర్ ఆఫీసర్లు ఉండటం వలన కార్మికులకు ఏ విధమైన ఉపయోగం లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి కేటాయించినటువంటి నిధులను వారికి అందజేయాలని వాటిని వేరే మార్గాల ద్వారా వేరే వాటికి ఉపయోగించకుండా భవననిర్మాణ కార్మికులకి అందజేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పునరాలోచన చేసి ఈ విధానాల అవలంబించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులతో ఆందోళనలతో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి కార్యదర్శి సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎంఈవో రమ**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




భద్రాచలం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి, ప్రధానోపాధ్యాయురాలు రమ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రమ మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో అగ్రగామిగా ఉండాలి అంటే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజలు,విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. వ్యవసాయం, తరగని ఇంధన వనరులు మొదలైన వాటిని వినియోగించుకుని భారతదేశంలోనే మన రాష్ట్రాన్ని ప్రప్రథమంగా ఉంచేందుకు విద్యార్థి దశ నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, పట్టుదలకలిగి ఉండి విద్యార్థులు విద్యలో 100 ఉత్తీర్ణతకి కృషి చేయాలని విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందాలని వివరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని "పునరుత్పాదక ఇంధన వనరులు" అనే అంశంపై వ్యాసరచన నిర్వహించారు.పోటీలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గురజాడ సాహిత్య సంస్మరణ సభ

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



తెలంగాణ సాహితి భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో స్థానిక శాఖా గ్రంథాలయం లో మహాకవి గురజాడ వర్ధంతి సందర్భంగా తాతోలు దుర్గాచారి అధ్యక్షతన సాహిత్య సంస్మరణ సభ ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా దుర్గాచారి మాట్లాడుతూ అభ్యుదయ కవితా పితామహుడు గురజాడ అని, వాడుక భాషలో ఎన్నో రచనలు చేసి సమాజాన్ని చైతన్యవంతం చేసిన సంఘ సంస్కర్త అని వారే మన అడుగు జాడ కొనియాడారు.అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ గురజాడ సాహిత్యాన్ని స్మరించుకోవడం మన అదృష్టం అన్నారు.యువత గురజాడ ఆశయాలను నెరవేర్చాలన్నారు. గురజాడ జరుగుతున్న సామాజిక అనాగరికతలపై కలం ఝుళిపించారు. కన్యాశుల్కం అనే నాటకం గొప్ప ప్రదర్శనలు ఇచ్చిందని,యువతకు మార్గదర్శి అని అన్నారు. కార్యక్రమంలో గోళ్ళ భూపతిరావు,జిల్లా అధ్యక్షులు మండవ సుబ్బారావు,ప్రముఖ కథకులు సిరంశెట్టి కాంతారావు, కవి రాళ్ళబండి బాలాజీ రాజు, గ్రంథాలయ నిర్వాహకులు జానీ,ఏటుకూరి తిరుమలరావు,వాణీ మేడం,సోంపాక సీత,కుంజా నాగలక్ష్మి,ఎస్ కే.జహీదా బేగం.యం.పద్మావతి,తిరుపతి వెంకటాచలం,కే.దుర్గాప్రసాద్,జే ఆర్ మూర్తి, పాఠకులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలపై ఐక్యపోరాటాలకు సిద్ధంకండి

*సారపాక, ప్రభాతవార్త :* భవన నిర్మాణ కార్మిక సంఘం పెయింటర్ల యూనియన్ బూర్గంపాడు మండలం జనరల్ బాడీ సమావేశం సారపాక సిఐటియు కార్యాలయంలో శ్రీను అధ్యక్షతన ఆదివారం జరగా ముఖ్య అతిథిగా గౌరవ సలహాదారుడు బత్తుల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్యంగా పోరాటాలు చేయాలని, ఇసుక, స్టీల్, సిమెంటు ఇతర వస్తువులు విపరీతంగా కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచడం వల్ల సామాన్యులు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేకుండా పోయిందని,అందుకు ఉపాధి కోసం కార్మికులు వలస పోతున్నారని అన్నారు. ఇక ప్రభుత్వ



పథకాలు అందని ద్రాక్షలా మారిందని వాపోయారు. కావున ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి అప్పారావు, కోశాధికారి మల్లయ్య, ఉపాధ్యక్షులు సిహెచ్ రమణయ్య, నూనె వెంకన్న, ముక్కంటి, హనుమ, ప్రేమ చందు, పెరిక స్వామి, బిచ్చు తదితరులు పాల్గొన్నారు.

# ఆటలను బహుమతుల కోసం కాకుండా ఇష్టంతో ఆడుకుంటాం...

**- సంపూర్ణ ఆరోగ్యమే మహాభాగ్యం**

**- 2కే రన్ లో ఉత్సాహంగా పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్..**

*కొత్తగూడెం, డిసెంబర్ 1 - (ప్రభాతవార్త):* రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి



చేసుకున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సంబరాల సందర్భంగా మొదటి రోజు ఆదివారం (డిసెంబర్ 1న) కొత్తగూడెంలోని ఇల్లందు క్రాస్ రోడ్ నుంచి రామచంద్ర డిగ్రీ కళాశాల వరకు జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కే రన్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఉత్సాహంగా సాగిన 2కే రన్ లో కలెక్టర్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, నాయకులు, విద్యార్థులు, వాకర్స్, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ... ఆటలను ఏదో బహుమతులు కోసమని కాకుండా మనం ఎంతో ఇష్టంతో ఆడుకుంటామని అన్నారు. నాకు బాల్యంలో ఆటల పట్ల అమితాసక్తి ఉండేదని చెప్పారు. ప్రజలకు,యువకులు, విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకే ఈ 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని, శ్రద్ధ వహించాలని, ఇలాంటి రన్స్



పెట్టడం వల్ల ముఖ్యంగా యువత, వయోవృద్ధులకు అత్యంత సహాయకరంగా ఉంటుందనన్నారు. ప్రతీ ఒక్కరికి ఉదయం



పూట నడక, రన్నింగ్ లాంటివి అవసరమని అన్నారు.. జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ 2కే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



డీవైఎస్ఓ పరంధామ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, నాగ సీతారాములు, వివిధ అసోసియేషన్ల సభ్యులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## మాలల సింహగర్జన సభకు తరలి వెళ్తున్న మాల ప్రజలు



*అళ్లపల్లి డిసెంబర్ 01 (ప్రభాతవార్త)*

మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీ మాల జాతి ప్రజలందరూ సికింద్రాబాద్ పేరేంట్ గ్రౌండ్లో జరిగే మాలల సింహ గర్జన సభకు ఆదివారం తరలి వెళ్లడం జరిగిందని మాల మహానాడు మండల అధ్యక్షులు కరకపల్లి సుధాకర్ అన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ మాలల సింహ గర్జన భారీ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాలలోని మాల జాతి ప్రజలు వారి హక్కుల కోసం పోరాటాల కోసం నడుం బిగించి సికింద్రాబాద్ గ్రౌండ్లో జరగబోయే మహాసంగ్రామ సింహ గర్జన మహాసభకు మాల కమ్యూనిటీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నులకతాటి శ్రీనివాస్ రావు, గాదుదుల ప్రసాద్, బాబు, దాసు, పరమ స్వామిదాస్, చంద్రబాబు, యాకయ్య, దారం శ్రీను, మద్దెల రాములు, మలిపెద్ది కనకరత్నం, రాము, నిట్ట చిరంజీవి, సంజీవరావు, కమలాకర్, స్టాలిన్, తదితరులు తరలి వెళ్లారు.

## మండలంలో మోస్తారు వాన ఆందోళనలో అన్నదాతలు

*చండ్రుగొండ ప్రభాతవార్త*



మండలంలో ఆదివారం సాయంత్రం మోస్తారు వాన కురిసింది పంటలు చేతికొచ్చే సమయంలో వాన కురవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు పంట కల్లాల్లో ఉన్న వరి ధాన్యాన్ని తడవకుండ ద పరదాలును రైతులు కప్పుకున్నారు వాతావరణంలో వచ్చిన మార్పులు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రైతులు ఆందోళన చెందుతున్నారు ముఖ్యంగా పత్తి వరి రైతులు వాన వల్ల పంట నష్టపోవాల్సి వస్తుందని భయాందోళన చెందుతున్నారు మరో రెండు రోజులు పాటు వానలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు రైతులను మరింత కలవర పెడుతుంది




## జూనియర్ ఫారెస్ట్ అసిస్టెంట్ పోస్ట్‌ల భర్తీ కొరకు సింగరేణి అంతర్గత అభ్యర్థులకు రాత పరీక్ష



*కొత్తగూడెం, డిసెంబర్ 1 - (ప్రభాతవార్త):*

సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న జూనియర్ ఫారెస్ట్ అసిస్టెంట్ - (టి ఎస్ గ్రేడ్-ఈ) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారము రోజున సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. 12 ఖాళీలకు గాను అర్హులయిన 542 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, 469 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జీఎం(పర్సనల్) వెల్ఫేర్ ఆర్‌సి కే.శ్రీనివాస రావు, జీఎం (ఈఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావులు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు.ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్, సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం



వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జీఎం(పర్సనల్) వెల్ఫేర్ ఆర్‌సి కె.శ్రీనివాస రావు, జీఎం విజిలెన్స్ (ఈ ఎం) కే.ప్రసాద రావు, డిజిఎం(పర్సనల్) పి. వేణుగోపాల రావు, పర్సనల్ మేనేజర్ కే.ప్రకాశ రావు, విజిలెన్స్ ఆఫీసర్లు షకీర్ మొహినుద్దీన్, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ యం.డి. జాకీర్ హుస్సేన్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మాలమహానాడు సింహగర్జన సభకు తరలివెళ్లిన నాయకులు



*కొత్తగూడెం, డిసెంబర్ 1 - (ప్రభాతవార్త):*

ఆదివారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే మాల మహానాడు సింహ గర్జన సభకు మాల మహానాడు రాష్ట్ర సెక్రెటరీ జనరల్ మధుసూదన్ రావు (చిన్ని ) ఆధ్వర్యంలో కొత్తగూడెం నుండి బస్సులలో హైదరాబాద్‌కు కార్యకర్తలు తరలి వెళ్లారు. మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రవీందర్, రాష్ట్ర అధికార ప్రతినిధి మేతిని లక్ష్మి, జిల్లా మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు నక్కా సృజన, జిల్లా అధ్యక్షురాలు మేరుగు అనసూర్య, జిల్లా అధ్యక్షులు నాగేందర్ (బుస్సి )ఉపాధ్యక్షులు శనగ పుల్లయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు శనగ ప్రభాకర్, శెట్టి కమలాకర్ జిల్లా, పట్టణ నాయకులు సత్యమ్మ, సీర చిరంజీవి, జెల్లా రాజేష్, కృష్ణ, లాలయ్య, నక్కా నరసింహా రావు, బర్ల వెంకటమ్మ, కాసులమ్మ, సుజాత, రాధా, శనగ గబ్రిల్, బర్ల లాల్బాబూ, నక్కా సురేష్, నర్సమ్మ, సత్తమ్మ, శనగ రఘు, రాజు, గోపి, నరసింహా రావు, సునీతారని, సరస్వతి, లక్ష్మీ, గంగ తదితరుల సమీకరణతో కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.

## గోదావరి పవిత్ర జలాలతో శివలింగానికి అభిషేకం

*పాల్వంచ టౌన్, డిసెంబర్ 1 - (ప్రభాతవార్త):*

కార్తిక మాసం సందర్భంగా 1008 కలశాలతో గోదావరి పవిత్ర జలాలతో పాల్వంచలోని చింతలచెరువు కట్టపై ఉన్న శ్రీ ఆత్మ లింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం 1008 కలశాలతో శివలింగానికి అభిషే కం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మచ్చ శ్రీనివాసరావు దంపతుల నేతృత్వంలో నిర్వ హించిన ఈ అభిషేక మహోత్సవానికి జాతీ య అయ్యప్ప సేవా సమితి బాధ్యులు రాజ్ దేశ్ పాండే, గొల్లగూడెం సాయి సత్సంగం సేవకులు గాజుర్ల వీరభద్రం దంపతులు హాజరయ్యారు. వేలాదిగా తరలివచ్చిన భ క్తులు తమ స్వహస్తాలతో గోదావరి జలా లను శివలింగంపై అభిషేకం చేసి తరించా రు. కాకతీయుల కాలంలో ఆవిర్భవించిన ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం శివరాత్రి పర్వదినం రోజున సూర్యకిరణాలు శివలిం గంపై పడే అద్భుతమైన ఆలయంగా గుర్తిం పు ఉంది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం లో ఆలయ ప్రధాన పూజారి జితేందర్ శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప భజన నిర్వహించారు. సుమారు 2000 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ అభిషేక కార్యక్రమానికి అయ్యప్ప సాయిబా బా, భవాని, శివ మాలధారులు హాజరయ్యా రు.

# ప్రత్యేక మార్కెట్ ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు చెయ్యాలి

**- తెలంగాణ జన సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి గోపగాని శంకర్‌రావు**

*జూలూరుపాడు, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:*

మండల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ జన సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి గోపగాని శంకర్ రావు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో టీజెఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ ఉద్యమ కారులు కాకర్ల గ్రామానికి చెందిన రాచబంటి వెంకట నర్సయ్య, అనంతారం గ్రామానికి చెందిన బొర్రా ఉపేందర్‌లు టీజెఎస్ పార్టీలో చేరారు .తెలంగాణ జన సమితి కండువా కప్పి గోపగాని పార్టీలోకి



ఆహ్వానించారు. ఈ సందర్భంగా శంకర్ రావు మాట్లాడుతూ ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని జూలూరుపాడును విభజించాలన్నారు. రైతులు పండించిన పత్తికి గిట్టుబాటు ధరలు లభించేందుకు జూలూరుపాడు మండల కేంద్రంలోని ప్రస్తుతం కొనసాగుతున్న పత్తి కొనుగోలు కేంద్రం స్థానంలో ప్రత్యేక వ్యవసాయ మార్కెట్ ను ఏర్పాటు చేసి శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మార్కెట్ సమస్యను పరిష్కరించేందుకు టీజెఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కలిసి వినతి పత్రం అందచేస్తామన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో తలాపునే పారుతుంది గోదావరి నీ చేను,చెలక ఎడారి అనేపాటను గుర్తు చేసేవిధంగా సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం ఉందన్నారు. సీతారామ ఎత్తి పోతల పథకం కాల్వ నిర్మాణం మండలం నుంచి ఎన్ఎస్పీ కెనాల్ కు గోదావరి జలాలను తీసుకు వెళ్లేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు సాగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీజెఎస్ నాయకులు ఉన్నం సతీష్ కుమార్,వెంకట నర్సయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

*పాల్వంచ టౌన్, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:*



మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం సందర్భంగా



అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచే పరిసర గ్రామాల నుంచి కాక జిల్లా నలుమూలల నుంచే కాక ఇతర జిల్లాల నుంచి భక్తులు తమనరు చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాసనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరెలు, కనుములు తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ఈవో రజినికుమారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

# తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం సమావేశం

*పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త:*

తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాల్వంచలోని వర్తక సంఘం భవనం నందు పాల్వంచ పట్టణ, మండల మున్నూరు కాపుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి పాల్వంచ పట్టణం, మండలం నుండి మున్నూరు కాపు కులస్తులు అధిక సంఖ్యలో హాజరైనారు. ఈ సందర్భంగా హాజరైన మున్నూరు కాపులను ఉద్దేశించి సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ... గతంలో తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం పేరిట రాష్ట్ర కమిటీ రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని, ఆయొక్క కమిటీకి అనుబంధంగా పాల్వంచ పట్టణ మరియు మండల కమిటీలు ఏర్పాటు చేయడం కోసం ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ రాష్ట్ర కమిటీ ఏర్పాటైన కొద్ది రోజుల తర్వాత గతంలో అనగా మూడు సంవత్సరాల క్రితం పాల్వంచ పట్టణ, మండల కమిటీలు ఏర్పాటు చేయడానికి సమావేశం ఏర్పాటు చేస్తే అప్పుడు కొంతమంది వ్యక్తుల వలన ఆ కమిటీల ఏర్పాటు వాయిదా పడిందని, వాయిదా పడటం వల్ల కొంతమంది మున్నూరు కాపు వ్యక్తులు, మున్నూరు కాపు కులమునకు సంబంధం లేని ఆంధ్రా ప్రాంతానికి చెందిన



తూర్పుకాపులు, నాగేశపాల్లు కలిసి ఒక సంవత్సరం క్రితం పాల్వంచ పట్టణ మున్నూరు కాపు సంఘం అని రిజిస్ట్రేషన్ చేయించుకుని పాల్వంచలో మున్నూరు కాపు సంఘం అంటే వారిదేనని, తూర్పుకాపులు, నాగేశ పొల్లు 500 రూపాయలు తీసుకొని కుల సంఘం సర్టిఫికెట్లు జారి చేస్తూ వారికి సంబంధం లేని మున్నూరు కాపు కులాన్ని వారి కులం అని చెప్పు కోవడం విడ్డూరంగా ఉన్నదని, దీనివలన నిజమైన తెలంగాణ మున్నూరు కాపులకు భవిష్యత్తులో తీవ్ర అన్యాయం జరిగే పరిస్థితి ఉన్నదని అందువలన ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినదని అన్నారు. ఆ తర్వాత హాజరైన పలువురు మున్నూరు కాపు నాయకులు సభను ఉద్దేశించి మున్నూరు కాపు కులస్తుల పలు సమస్యల పట్ల ప్రసంగించారు. ఈ సమావేశంలో నాయకులు చింత నాగరాజు, ఆకుల ఆనంద్, మిరియాల కమలాకర్, మద్దుల వీర మోహన్



రావు, బాలినేని సత్తిబాబు, బాలినేని నాగేశ్వరరావు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, తోట మల్లేశ్వరరావు, సాధం రామకృష్ణ, పత్తిపాటి శ్రీనివాసరావు, పూసల కొండలరావు, కొత్తచెరువు హర్షవర్ధన్, ముళ్లపాటి శ్రీకాంత్, గ్రంధి రమేష్, సంగీతం లెనిన్, తోట శ్రీనివాసరావు, ముత్యాల శేఖర్, అల్లాడ రమేష్, అడపాల వెంగళరావు, గంధం నరసింహారావు, కనకం రామయ్య, భోగి లక్ష్మయ్య, రామిశెట్టి లక్ష్మణ్, తోట ప్రవీణ్, ధర్మపురి ప్రసాద్, పూజాల ప్రసాద్, జమ్ముల శివ, బాలినేని వీరయ్య, చిల్ల వెంకన్న, అన్నం ప్రభాకర్, బండారి సుధాకర్, బండారి క్రాంతి, వాసనశెట్టి వెంకటేశ్వర్లు, బండి వెంకన్న, మద్దిరాల అశోక్, కుమ్మరికుంట్ల నాగేశ్వరరావు, తోట లోహిత్ సాయి,గోవాడ గుణ, ముత్తినేని గోకుల్, ధర్మపురి రాము, తోట గోపి చరణ్, యమ్మన భాను తేజ, వేమా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని సందర్శించిన కలెక్టర్






*పాల్వంచ టౌన్, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:*

పాల్వంచ కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని కలియ తిరుగుతూ మరింత అభివృద్ధి చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. టూరిజం, ఫారెస్ట్, కేటీపీఎస్ అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని సందర్శించే పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ,సౌకర్యాలు కల్పించాలి..పర్యాటకులను ఆకర్షించే విధంగా వెదురు బొంగు లతో కట్టడాలు చేయాలని కలెక్టర్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం, ఫారెస్ట్, కేటీపీఎస్ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్



*రుద్రంపూర్, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:*

ఈరోజు 4 ఇంక్లైన్ గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క స్వచ్ఛ భారత్ ముఖ్య ఉద్దేశం 4 ఇంక్లైన్ ఐటిఐ వెనుకాల నుంచి ధన్వాద్ కు పోయే రోడ్డు కు ఇరువైపులా చెత్తాచెదారం పిచ్చి పిచ్చి మొక్కలు మొలచి ఆ దారి గుండా వెళ్లే ప్రయాణికులకు ముఖ్యంగా సెంట్ జోసఫ్ స్కూల్ కు వెళ్లే స్కూల్ విద్యార్థులకు పాములు తేలులు వంటి విష జంతువుల నుంచి ప్రమాదం పొంచి ఉన్నది అని ఎన్నిసార్లు గ్రామపంచాయతీ సెక్రెటరీ గారికి ఆ యొక్క గ్రామ నివాసి అయిన రంజిత్ తెలియజేసిన పట్టించుకోని కారణంగా ఈరోజు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది యొక్క కార్యక్రమంలో గ్రామ ప్రజలతోపాటు బిజెపి పార్టీ మండల కార్యదర్శి బడే రమేష్, సొప్పరి క్రాంతి, గంటా శీను, రాజేశ్వరి, ఉమ శంకర్,వీరబాబు, లక్ష్మి,రాధా తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల సంక్షేమం కోసం నిరంతర పోరాటం

*రుద్రంపూర్, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం ఏరియా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ఐ.ఎన్.టియు.సి యూనియన్ కృషి చేస్తుంది అని తెలియజేస్తూ కార్మికుల అనుమతి మేరకే ఐఎన్టీయూసీ యూనియన్ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టామని ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పి అనేక హామీలు ఇచ్చి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిచినటువంటి ఏ.ఐ.టీ.యూ.సీ యూనియన్ ఇప్పటికైనా కార్మికుల పక్షాన ఉండాలని, కార్మికుల కోసం పనిచేయాలని కార్మికుల పక్షాన పని చేసేటటువంటి ఐఎన్టీయూసీ యూనియన్ పై విమర్శలు మానుకొని కార్మికుల కోసం , కార్మికుల సంక్షేమం కోసం పనిచేయాలని కోరారు. ఇటీవల జరిగినటువంటి కార్పొరేట్ స్ట్రక్చర్ మీటింగ్ లో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ యూనియన్ నాయకులు ఏ ఒక్క హక్కును కూడా పూర్తిస్థాయిలో యాజమాన్యాన్ని ఒప్పించకపోవడంపై కార్మిక వర్గం అసహనం వ్యక్తం చేస్తున్నారు అని తెలియజేశారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చినటువంటి ఏఐటియుసి యూనియన్ స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో కార్మికులు సుదీర్ఘకాలంగా ఇబ్బంది పడుతున్నటువంటి సొంతఇంటి కల, మారు పేర్లు గాని , సూటబుల్ జాబ్ , ఓవర్ మెన్స్ , సూపర్వైజర్ స్టాఫ్ , ఈపీ ఆపరేటర్స్ , వివిధ డిపార్ట్మెంట్లో పని చేసేటటువంటి ఉద్యోగుల క్యాడర్ స్కీమ్ వంటి పలు అంశాలపై ఎలాంటి స్పష్టత లేకపోవడంపై కార్మికులు అయోమయంలో ఉన్న పరిస్థితి నెలకొంది. ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సింగరేణి కార్మికులకు సంబంధించినటువంటి అనేక హక్కుల సాధనలో , కార్మికుల సంక్షేమం విషయంలో, నూతన హక్కుల విషయంలో ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాడుతుందని తెలియజేశారు.

## శాలివాహన సంఘం నూతన కమిటీ

*మధిర డిసెంబర్1 ప్రభాతవార్త*



మధిర మండల శాలివాహన (కుమ్మరి) సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కుమ్మరి కులస్తుల వనభోజనాల కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో మండలం మధిర పట్టణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీలో మధిర మండల కుమ్మర సంఘం అధ్యక్షుడిగా సిలివేరు బుచ్చి రామయ్య, మధిర పట్టణ కుమ్మర సంఘం అధ్యక్షుడిగా కోరంపల్లి చంటి, జిల్లా కార్యవర్గ సభ్యుడు మన్నేపల్లి గురునాథంలను ఎన్నుకోవడం జరిగింది కమిటీ సభ్యులుగా మధిర మండలం ఉపాధ్యక్షుడు అన్నవరపు సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి బాడిస వెంకటేశ్వరరావు మధిర పట్టణ ప్రధాన కార్యదర్శి బాడిస రవి తదితలను ఎన్నుకున్నారు.

## ఎయిడ్స్‌వ్యాధిపై అవగాహన కార్యక్రమం



*ఎర్రుపాలెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక ఎస్వీ అకాడమీ ప్రజా విజ్ఞానికేతన్ నందు కిండిల్ రూరల్ వెల్ఫేర్ సొసైటీ వారు ఆదివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షురాలు వి.అనూష మాట్లాడుతూ నిశ్శబ్దాన్ని చేధిస్తాం... ఎయిడ్స్‌ను అరికడదాం అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంవత్సరం ఐక్యరాజ్యసమితి వారు టేక్ దా రైట్స్ పాత్ మైహెల్త్, మై రైట్ అనే నినాదంతో ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన కోసం కృషి ఈ నిశ్శబ్ధ మహమ్మారిని తరిమికొట్టేందుకు యువత నడుంబిగించి ప్రతి విషయాన్ని తెలుసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎయిడ్స్‌పై అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సతీష్‌కుమార్, డైరెక్టర్లు మిరియాల శ్యాంప్రసాద్, ఎర్రబోలు నాగేశ్వరరావు, సొసైటీ సభ్యులు కనకవల్లి రమ్య కృష్ణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దయాకర్‌రెడ్డికి జీళ్లచెరువు నాయకుల కృతజ్ఞతలు



*కూసుమంచి, డిసెంబర్ 1 (ప్రభాతవార్త) :*

జీళ్లచెరువు గ్రామంలో ఐకేపీ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డికి, పాలేరు క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి జీళ్లచెరువు గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం వారు మర్యాద పూర్వకంగా కలిశారు. జీళ్లచెరువు గ్రామంలో వరి దిగుబడికి తగినట్లుగా గ్రామంలో కొనుగోలు కేంద్రం ఉంటే రైతులకు ఇబ్బంది తప్పుతుందని అన్నారు. తుంబూరి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, కాసాని వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, గ్రామశాఖ అధ్యక్షుడ కొండ శ్రీనివాసరావు, యువజన నాయకులు గోపి సింహాద్రి, బాలబోయిన శ్రీనివాస్, కత్తి శ్యాం, మొక్క రాము, అంబాల రామనాథం, గోపి రవి, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, కత్తిమహేష్ పాల్గొన్నారు.

## తూములో ఇరుక్కున్న జాలరి సురక్షితం



*మధిర డిసెంబర్1 ప్రభాతవార్త*

చేపల వేటకు వెళ్లి తూములో ఇరుక్కుపోయిన జాలరిని గ్రామస్తులు రెండు గంటల పాటు శ్రమించి సురక్షితంగా బయటికి తీశారు. ఆదివారం ఉదయం మండల పరిధిలోని సిరిపురం గ్రామ శివారు మల్లారం రోడ్డు వద్ద తూము ప్రాంతంలో చేపల కోసం గుంటలోకి దిగిన వెంగళ రాజు అనే గ్యాలరీ ప్రమాదవశాత్తు తూములో ఇరుక్కుపోయాడు. కేకలు విన్న స్థానికులు గ్రామస్తుల సహాయ సహకారాలతో ఇతన్ని తీసేందుకు జెసిబి లతో రెండు గంటల పాటు శ్రమించి ఇతన్ని సురక్షితంగా బయటకు తీశారు. విషయాన్ని తెలుసుకున్న మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఎట్టకేలకు రాజు బయటపడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## గుండెపోటుతో కళాకారుని మృతి

*మధిర డిసెంబర్ 1 ప్రభాతవార్త*



మధిర పట్టణానికి చెందిన నృ త్యకళా కారుడు కలవారి బ్రహ్మం (48) గుండెపోటుతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈయనకు భార్య ఇరువురు పిల్లలు ఉన్నారు. గడిచిన కొనేళ్లుగా జానపద సాంస్క ృతిక నృత్యాలను విద్యార్థులకు నేర్పిస్తూ ఈ ప్రాంతంలో పలు ప్రదర్శనలు ఇస్తూ కళాకారునిగా జీవనం సాగిస్తున్న బ్రహ్మం అందరికీ ఆత్మీయులుగా ఉండేవాడు. ఈయన ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురై హఠాత్మరణం చెందడం పట్ల మధిర రంగస్థల, కళాకారులు, మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఆయన పార్వతి ఉదయాన్నే సందర్శించి పలువురు నివాళులర్పించారు.

## విశ్రాంత ఉపాధ్యాయుని మృతి

*మధిర డిసెంబర్ 1 ప్రభాతవార్త*



పట్టణానికి చెంది న విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయులు, దాతృత స్వభావి, సహనశీలి, ఎన్నో దేవాలయాలలో పూజలు చేయించిన ఆధ్యాత్మికులు శ్రీ కోమఠ్రాజు వెంకటేశ్వరరావు ఆదివారం తుది శ్వాస విడిచారు.

## ఏకగ్రీవంగా మండల కమిటీ

*మధిర డిసెంబర్1 ప్రభాతవార్త*



ఉపాధ్యాయ సంఘం టీఎస్ యుటిఎఫ్ మధిర మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 202425 సంవత్సరానికి గాను టీఎస్ యుటిఎఫ్ మధిర మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఆదివారం జరిగిన 11వ, మండల మహాసభలో ఈ కమిటీని సభ్యులందరి ఆమోదంతో ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా బండారు నాగరాజు,ప్రధాన కార్యదర్శి గా ఇ వీరయ్య ఉపాధ్యక్షులుగా ఎస్ కె ఇబ్రహీం కాజా సునీ తకోశాధికారిబి చెన్న య్యకార్యదర్శులు గా జిబిఎంఎస్ రాణి, లాల్ అహ్మద్, డి.భాస్కర రావు వి.కొండలరావు మల్లా. రాజు కూరపాటి రమేష్ లంక నాగేశ్వరరావు కె.ఆదాము డి.కవి తపెంటి రాంబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల అధికారిగా అనుమోలు కోటేశ్వరరావు వ్యవహరించారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి..: ఏవో

*కూసుమంచి, డిసెంబర్ 1 (ప్రభాతవార్త) :*

రైతులు ప్రస్తుత వాతావరణ ప్రతికూల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండాలని ఏవో రామడుగు వాణి సూచించారు. . రానున్న రెండు రోజులు అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలలో, కళ్లాలలో ధాన్యం ఆరబోసిన రైతులు ధాన్యం తడవకుండా పట్టాలు కప్పుకుని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే పత్తి రైతులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## లక్ష తులసి అర్చన లో నందిని విక్రమాక్క



*మ్మధిర డిసెంబరు1 ప్రభాతవా*

మధిర పట్టణం లడకబజార్ లో ఉన్న శ్రీ స్వామిఅయ్యప్ప దేవాలయం లో నిర్వహించిన లక్ష తులసి పూజ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ..మల్లు నందిని విక్రమార్క పాల్గొన్నారు. మండల పూజ కార్యక్రమం లో భాగంగా లక్ష తులసి అర్చన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అన్న వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అయ్యప్ప గురు స్వాములు, మాలదారులు, పాల్గొన్నారు.

## సంధ్య“ కు ఉత్తమసేవా అవార్డు



*మధిర డిసెంబర్ 1 ప్రభాతవా ర్త*

ప్రపంచ ఎయిడ్స్ దినం పురస్కరించుకొని మధిర పట్టణ పి పి యూనిట్ లో సీనియర్ ఏఎన్ఎమ్ గా విధులు నిర్వహిస్తున్న పంతంగి సంధ్యకు ఉత్తమ సేవ అవార్డును అందజేశారు. ఎయిడ్స్ ర్యాలీ ముగింపు కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కళావతి భాయ్ జిల్లా ఎయిడ్స్ లెప్రసి పోగ్రామ్ అదికారి డా.రామారావు మాజీ జెడి డా.జయ కుమార్ ఇతర వైద్య అధికారులు వివిధ హోదా ల్లో వున్న వారి సమక్షంలో సంధ్యకు అవార్డు అందజేసినారు. గత 28ఏళ్ల నుండి పీహెచ్ సి బనిగండ్లపాడు, పీహెచ్ సి మాటూరుపేట పీహెచ్ సి దెందుకూరులో ప్రస్తుతం పీపీ యునిట్లో విధులు నిర్వహిస్తున్న ఈమె వైద్య సేవలు అందించడంలో విధి నిర్వహణల పట్ల అంకిత భవాని ప్రదర్శించారని పేర్కొన్నారు... ఈ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున జిల్లా అసిస్టెంట్ మాస్ మీడియా అధికారి సాంబ శివారెడ్డి పాల్గొన్నారు.

## రిటైర్ అయిన అబ్దుల్ అలీమ్ కి సన్మానం

*బూర్గంపహాడ్ ,డిసెంబర్ 1,ప్రభాతవార్త:*

ఐటీసీ పేపర్ బోర్డు పరిశ్రమలో గత 36 సంవత్సరాలుగా సేవలందించి రిటైర్మెంట్ అయిన అబ్దుల్ అలీం భాయ్ గారిని జమాతే ఇస్లామీ హింద్ సారపాక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ అంకితభావంతో 36 సంవత్సరాలు కార్మికులుగా సేవలందించి కార్మిక అభివృద్ధితో పాటు పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడినటువంటి అలీమ్ భాయ్ గారు ఎందరికో ఆదర్శపాయులని కొని ఆడారు వేతన ఒప్పందాల్లో సలహాలు సూచనలు చేస్తూ వేతన ఒప్పందంలో పాల్గొని మంచి వేతన ఒప్పందాలు జరగటానికి ముఖ్య భూమిక పోషించారని అని అన్నారు ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి తెలంగాణ రాష్ట్ర సందేశ విభాగ సభ్యులు. జనాబ్ అబ్దుల్ బాసీత్ , దావత్ మస్జిద్ అధ్యక్షులు మహమూద్ ఖాన్. ఐటిసి పి ఎస్ పి డి కార్మిక నాయకులు కనకమేడల హరిప్రసాద్, యారం పిచ్చిరెడ్డి. గోనె రామారావు.సానికొమ్ము శంకర్ రెడ్డి, మిల్లికంటి వెంకటేశ్వర్లు. జమాతే ఇస్లామిక్ హింద్ సారపాక సభ్యులు ఎండి ఇషాక్,జహీర్ పాషా,సైదుద్దీన్,షేక్ అబ్దుల్ సలీం ఇమ్రాన్,సిలార్, జాహుర్, హఫీజ్, ఇబ్రహీం, కార్మికులు, శ్రీను,నరేష్, రఫీక్,భాషరత్,నాగూర్ వలి, సాబీర్, సోహెల్,శేషవాలి,బాబా,అజీజ్, పాల్గొన్నారు.

# హెచ్.ఐ.వి. రహిత జిల్లాగా నిర్మించడంలో యువత పాత్ర కీలకం

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి**

**యువత హెచ్.ఐ.వి. పై పూర్తి అవగాహన కలిగి ఉంటేనే నిర్మూలన సాధ్యం**

**ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ**



**ఖమ్మం డిసెంబర్1, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లాను హెచ్.ఐ.వి. రహిత జిల్లాగా నిర్మించడంలో యువత పాత్ర కీలకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి అన్నారు.ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నుండి ఎస్.ఆర్. అండ్ బి.జి.ఎన్.ఆర్ కళాశాల వరకు నిర్వహించిన ర్యాలీలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి మాట్లాడుతూ హెచ్.ఐ.వి. వ్యాధిగ్రస్తులు అందరూ మందులు క్రమం తప్పకుండా వాడుతూ, పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, ఆత్మస్థైర్యంతో అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు వైద్య, ఆరోగ్య శాఖాధికారి (ఎయిడ్స్ లెప్రసీ) డా. డి. రామరావు మాట్లాడుతూ, ముఖ్యంగా యువత హెచ్ఐవి గురించి తెలుసుకొని హెచ్ఐవి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవి టెస్ట్ చేయించుకొని తమ యొక్క హెచ్ఐవి స్థితిని తెలుసుకోవాలని, ఈ సమస్య ఏ ఒక్కరిదో కాదని, ఇది సామాజిక అంశం అని, ప్రజలందరూ భాగస్వాములై గుర్తెరిగి అవగాహన కల్పించాలని కోరారు. ఒక్క వైద్య విభాగం ద్వారానే హెచ్.ఐ.వి. నిర్మూలన సాధ్యం కాదని, జిల్లాలో అన్ని శాఖలు కూడా తమ వంతు బాధ్యతగా హెచ్.ఐ.వి. పై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా యువత హెచ్.ఐ.వి. పై పూర్తి అవగాహన కలిగి ఉంటేనే నిర్మూలన సాధ్యమని తెలిపారు.జిల్లా ప్రధాన ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్ మాట్లాడుతూ, హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మందులు క్రమం తప్పకుండా తీసుకొని ఏ.ఆర్.టి. సిబ్బందిచే సలహాలను తీసుకొని జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని తెలియజేశారు. ఏ.ఆర్.టి. మెడికల్ ఆఫీసర్ డా. జయ కుమార్ మాట్లాడుతూ,హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా మందులు వాడాలని, ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే సరైన సమయంలో సిబ్బందితో కలిసి వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని తెలియజేశారు.అనంతరం డి.ఏ.పి.సి.యు. ఆధ్వర్యంలో జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన



ఏ.ఆర్.టి. ఖమ్మం, జనవాణి, జాగృతి, అప్పా ప్లస్, వై.ఆర్.జి. కేర్ లింకు వర్కర్స్, క్రిస్టియన్ సర్వీసెస్ యూనిట్, సత్య సాయి సేవా సమితి స్వచ్ఛంద సంస్థ లకు అవార్డు లు ప్రధానం చేశారు.ర్యాలీ దారి పొడవునా పోలూరి రాము కళజాత బృందం ద్వారా హెచ్ఐవి పై అవగాహన కల్పించారు.ఈ ర్యాలీ లో మమతా నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, సిబ్బంది, శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు, జాగృతి, జనవాణి, అప్పా ప్లస్, వై ఆర్.జి. కేర్ లింకు వర్కర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ, ఆశ పాజిటివ్ పీపుల్ అసోసియేషన్ సిబ్బంది, డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి డిసెంబర్ 2న సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 630 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 1030 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి చేరుకొని మధ్యాహ్నం 2.00 గంటల వరకు టేకులపల్లి మండలంలో పర్యటించనున్నారు.సాయంత్రం 430 గంటలకు నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, 5.00 గంటలకు కొత్త కొత్తూరులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, నేలకొండపల్లి మండల లబ్దిదారులకు సి.ఎం.ఆర్ ఎఫ్. చెక్కులను అందజేస్తారు. సాయంత్రం 530 గంటలకు భైరవుని పల్లి, 6.00 గంటలకు రాయిగూడెం, 630 మంగాపురం తండా గ్రామాల్లో పర్యటించి పలు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం 730 గంటలకు ఖమ్మంలోని తన నివాసానికి చేరుకుంటారు.

## ప్రియదర్శిని లో గ్లోబల్ లీడర్ మీట్

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 1, ప్రభాతవార్త**




ప్రియదర్శిని ఇంజనీరింగ్ మైల కళాశాలలో గ్లోబల్ లీడర్ మీట్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లీ నవీన్ బాబు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని తమ కళాశాలకు కల్పించినందుకు నెక్స్ట్ స్టెప్ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు, విదేశాలలో చదువుకోవడం అనేది జీవితాన్ని మార్చే అనుభవం, ఇది మీ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్లేటప్పుడు అనేక ప్రయోజనాలను అందిస్తుందని. ఒక విదేశీ దేశంలో చదువుకోవడం ద్వారా, మీరు విభిన్న సంస్కృతి గురించి లోతైన అవగాహనను పొందడమే అవుతుంది అన్నారు. ఈ సందర్భంగా కాలిఫోర్నియా మిరామార్ విశ్వవిద్యాలయం, యునైటెడ్ స్టేట్స్ అఫ్ అమెరికా జెనీవా స్కూల్ ఆఫ్ డిప్లొమసీ, స్విట్జర్లాండ్ లతో ఎం ఓ యు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్స్ట్ స్టెప్ మేనేజింగ్ పార్ట్నర్ సిహెచ్ రిషిత రావు, ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్, అకాడమిక్ డైరెక్టర్ వెంకటరమణ,వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## 2025 ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్‌గా కొత్త వెంకటేశ్వరరావు ఎన్నిక

**ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్1 ప్రభాతవార్త**

ఉమ్మడి ఖమ్మం జిల్లా 2025 గవర్నర్గా కొత్త వెంకటేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా గుమ్మడవెల్లి శ్రీనివాస్ నూత్ననగా ఎన్నికైన కొత్త వెంకటేశ్వరరావు చేత ఆదివారం ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఎలక్షన్ ఆఫీసర్ కడవెండి శ్రీనివాస్ కాన్ఫరెన్స్ చైర్మన్ రేగురి హనుమంతరావు ఖమ్మం 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ ఇంటర్నేషనల్ ఆఫీసర్స్ గంప నాగేశ్వరరావు గంగిశెట్టి జగదీష్ చిదిరాల లింగయ్య పోలిశెట్టి శ్రీ శివకుమార్ దోసపాటి వెంకటేశ్వరరావు ఎర్రం సుజాత గోల రాధాకృష్ణ మా శెట్టి వరప్రసాద్ దారా నరసింహారావు దారా మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## పాడి పశువుల పెంపకానికి చేయూత

**జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**బూర్గంపహాడ్ ,డిసెంబర్ 1,ప్రభాతవార్త:**

పాడి పశువుల పెంపకానికి మరింత చేయూతను అందిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. ఆదివారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో పివి నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయల జాతీయ సేవా పథకంలో భాగంగా పశు వైద్య శిబిరాన్ని కలెక్టర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువుల పెంపకం అనేది కొంచెం కష్టమైన పని అయినప్పటికీ దాని ద్వారా లాభాలను అర్జించవచ్చని తెలిపారు. ఒకప్పుడు పాడి రైతులు పశువులను పెంచాలంటే తెల్లవారుజామున నుంచే మేత వేయటం పాలు పితకడం వంటి చాకిరీ ఉండేదని చెప్పారు. ప్రస్తుతం పరిస్థితుల దృష్ట్యా ఎక్కువ మంది పాడి రైతులు ఆసక్తి చూపడం లేదన్నారు. ప్రభుత్వ పరంగా పాడి రైతులకు ఎన్నో రకాల ప్రోత్సాహాలను అందిస్తుందని తెలిపారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకంలో పశువుల షెడ్లకు, మేత పెంపకానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని చెప్పారు. కొంత అవగాహన రాహిత్యంతో రైతులు వీటిని సద్వినియొగం చేసుకోలేక పోతున్నారని అన్నారు. ఏదైనా మనం సాధించాలంటే అది సొంత ఊరిలోనే సాధించేలా ఆలోచనలు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో స్థలాలు, గోపాల మిత్రులు అందుబాటులో ఉంటే అక్కడ పశువైద్యశాల ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. పాడి రైతులకు అనేక సబ్సిడీ పథకాలను ప్రభుత్వం వర్తింపు చేస్తుందని అన్నారు. జిల్లాలో పాడి సంపదను పెంచేందుకు తన వంతు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ చెప్పారు. పాడి రైతులు పశువులకు సంక్రమించే వివిధ రకాల జబ్బుల విషయంలో వెంటనే పసికట్టి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్సలందించాలని చెప్పారు. పాడి పశువులకు ప్రస్తుతం మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, గ్రామాల్లో వాటిని మరింత విస్తరింపజేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. పశు వైద్య శిబిరాల నిర్వహణతో మరింత అవగాహన కలుగుతుందని వీటిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాడి రైతులు ప్రభుత్వం అందించే వివిధ రకాల పథకాలను వినియోగించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. అనంతరం గ్రామంలో విజయ డైరీ ఏర్పాటు చేయాలని పలువురు మహిళలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు .

స ం బ ం ది. త
వ ం చా య ు తీ

అధికారులు విజయ పాల డైరీ ఉన్నదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు . ప్రస్తుతం విజయ డైరీని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రతినెల అద్దె చెల్లించే విధంగా చూసుకోవాలని ఆదేశించారు జిల్లా పశు వైద్య అధికారులు డైరీ ప్రారంభించాలని ఆదేశించారు . వెటర్నరీ వైద్యశాల ఐటీసీ సిఎస్ఆర్ నిధుల నుండి నిర్మించనున్నారని వైద్యశాలకు వైద్యులను ఏర్పాటు చేయాలని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారు . స్థానికుడు చంచలపు వెంకటరమణ తన తండ్రికి సంబంధించి సీఎం సహాయ నిధి డబ్బు అందలేదని దాన్ని పరిశీలించాలని అభ్యర్థించగా సానుకూలంగా స్పందించారు . ఈ కార్యక్రమంలోఅసోసియేట్ డీన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బి.పురేందర్, పశుగణాభివృద్ధి అధికారి డాక్టర్ కిషోర్, సహాయ సంచాలకులు సత్యప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి ,రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీఓ సునీల్ శర్మ స్థానిక పంచాయతీ కార్యదర్శి బాలయ్య, గోపాలమిత్రలు తాటి గోవిందరెడ్డి, నాగరాజు ,నాగేష్ ,యూనివర్సిటీ ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# దడ పుట్టిస్తున్న తుఫాన్ హెచ్చరికలు...!

## సాగర్ ఆయకట్టు పరిధిలో ఇంకా 40 శాతం పూర్తికాని వరి కోతలు

## రోడ్లపై ఆరబోసిన వేలాది టన్నుల ధాన్యం



**తుఫాను హెచ్చరికలు ధాన్యం రైతుల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి... జిల్లాలో వరి కోతలు దాదాపు 60 శాతానికి పైగా పూర్తి అయ్యాయి.... కానీ సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో ఇంకా 40 శాతానికి పైగా వరి కోతలు పూర్తి కావాల్సి ఉన్నాయి... వరి కోత యంత్రాల ద్వారా జరుగుతున్నందున వరి కోసిన రోజే ధాన్యం కైలు కూడా అవుతుంది .... యంత్రం ద్వారా వచ్చిన ఆ ధాన్యాన్ని తేమ శాతం తగ్గించుకునేందుకు రోడ్లపై వేల టన్నుల ధాన్యం ఆరబోసి ఉంచుతున్నారు... కాగా తుఫాను ప్రభావంతో ఖమ్మం జిల్లాతో సహా ఉమ్మడి భద్రాద్రి జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణం శాఖ హెచ్చరిస్తోంది... దానికి అనుగుణంగానే ఆదివారం జిల్లాలో పలుచోట్ల ఓ మోస్తరు జల్లులు కురిసాయి... ఒకవేళ భారీ వర్షాలు కురిస్తే కోత కోయకుండా నిలువుపై ఉన్న వరి దెబ్బతింటుంది అదేవిధంగా ఇప్పటికే వరి కోసి ఆరబెట్టిన ధాన్యం తడిసి క్వాలిటీ దెబ్బ తినే ప్రమాదం ఉంది.**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

ప్రస్తుత తుఫాన్ హెచ్చరిక లతో ధాన్యం రైతులు హడలిపోతున్నారు. ఒకవేళ భారీ వర్షాలు కురిస్తే ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట దెబ్బతింటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో కొరయడంతో జిల్లాలో వరి నాట్లు ముందుగానే వేశారు దాంతో ఇప్పటికే 60 శాతానికి పైగా వరి కోతలు పూర్తి చేసుకుని అనేకమంది రైతులు దాదాపు ధాన్యం కూడా వెనువెంటనే కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవడం కూడా చాలా వరకు జరిగింది. అయితే ఇంకా 30 నుంచి 40 శాతం వరకు వరి కోతలు పూర్తి చేయాల్సి ఉంది. ఇందులో 15 నుంచి 20 శాతం వరి కోతలు చేసుకొని, తేమశాతం తగ్గించుకునేందుకు, ధాన్యాన్ని రోడ్ల వెంట ఖాళీ స్థలాల్లో రైతులు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ఆరబోసి ఉంచారు. దాదాపు కొన్ని వేల టన్నుల ధాన్యం రోడ్లపై ఆరబోసి ఉంది. పొరపాటున భారీ వర్షం గనుక కురిస్తే ,అంత పెద్ద మొత్తంలో ఆరబోసిన ధాన్యం తడిసిపోకుండా రైతులు కాపాడుకోవడం కష్టమని కొందరు అంటున్నారు. ఇంతకాలం కష్టపడి పంట పండించి, తీరా చేతికి వచ్చే సమయంలో వర్షానికి తడిస్తే ,ధాన్యం రంగు మారిపోయి దెబ్బతింటుంది, దానివల్ల సరైన ధర లభించక రైతు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండు రోజులపాటు తుఫాను ప్రభావంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఇప్పటికే ప్రకటించి ఉన్న విషయం తెలిసిందే. .....

సకాలంలో ధాన్యం కొనుగోలుతో రైతుల్లో ఆనందం... ఇదిలా ఉంటే ఖమ్మం జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడంతో పాటు రవాణా విషయంలో కూడా ఇబ్బంది లేకుండా చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంతో పోల్చితే ప్రస్తుతం ధాన్యం కొనుగోలు సాఫీగా సాగుతున్నాయని వారు పేర్కొంటున్నారు. గతంలో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం రోజుల తరబడి కాటాలు వేయకుండా ఉంచేవారని ,బస్తాల కొరత రవాణా ఇబ్బంది ,వాటితో పాటుగా తరుగు పేరుతో రైతుల ధాన్యాన్ని ఇస్తాను రీతిగా దోపిడీ చేశారని రైతులు పేర్కొంటున్నారు. తాలు శాతం కింద కాటా వేసే సందర్భంలో కోత విధించడమే కాకుండా, రైస్ మిల్లుల దగ్గర కూడా మిల్లుల యజమానులు తరుగు పేరుతో అక్కడ కూడా కోత విధించేవారని ,ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా, ఆలస్యం కాకుండా, వెంట వెంటనే ధాన్యం కొనుగోలు చేస్తున్నారని మిల్లర్ల వద్ద ధాన్యంలో కోత విధించకుండా ప్రభుత్వం అడ్డుకుందని రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు మరో 10 రోజులు పాటు కురవకొండ ఉంటే, దాదాపు జిల్లాలో ధాన్యం రైతులు ఒడ్డున పడతారని రైతులు అంటున్నారు.

ఇప్పటికే రోడ్లపై ఆరబెట్టిన ధాన్యాన్ని తడవకుండా , కాపాడుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకునే పనిలో రైతులు నిమగ్నమయ్యారు.

కానీ పట్టాలు, పరదాలు ఎన్ని కప్పిన భారీ వర్షాలు కురిస్తే మాత్రం ధాన్యం రైతులు ఎంతో కొంత నష్టపోక తప్పదని పలువురు అంటున్నారు. మొత్తం మీద ధాన్యం రైతులు అప్రమత్తంగా ఉండి ఈ తుఫాను గండం గట్టెకేదాకా ,ఆరబోసిన ధాన్యం తడిసిపోకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది.

# విజయ్ కుమార్ సేవలు అమోఘం

ఖమ్మం డిసెంబర్ 1, ప్రభాతవార్త

40 ఏళ్ల ఉద్యోగ ప్రస్థానంలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వం లలో సర్వీస్ చేసి ట్రెజరీ డిపార్ట్మెంట్ లో 28 సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి అంచలంచెలుగా పదోన్నతులు పొంది అనంతరం ఉద్యోగ విరమణ చేసిన ఎటిఓ, డిటిఓ ఖమ్మం బుర్రి విజయ్ కుమార్ సేవలను పలువురు అతిథులు అభినందించారు. టిటి డి సి భవనం ఖమ్మం లో సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిబివీ టీజి ఓ రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, టి జి ఓ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు మోదుగు వేలాద్రి టీజీవో జిల్లా కార్యదర్శి , ఖమ్మం డిప్యూటీ డైరెక్టర్ ఎస్వీఎస్ నరసింహ మహబూబాద్ డిటిఓ వెంటపల్లి సత్యనారాయణ పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వై వెంకటేశ్వర రావు , ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయకుమార్ , క్లాస్ ఫోర్త్ సంఘం జిల్లా అధ్యక్షులు బిక్కు



నాయక్ పెన్షనర్స్ సంఘ నాయకులు జనార్ధన్ రావు గారు ప్రిన్సిపాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాస్ టీఎన్జీవో జిల్లా నాయకులు గుంటపల్లి శ్రీనివాసరావు తాళ్లూరి శ్రీకాంత్ టీజీవో మాజీ అధ్యక్షులు లీరీ . ఖాజా మియా, జిల్లా ట్రెజరర్ శేష్ ప్రసాద్ టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ బట్టు వెంకన్న సుధారాణి శారద మంజుల నాగేంద్ర కుమారి సంధ్యారాణి పద్మావతి పద్మ జ్యోతి వెంకటరమణ నూర్జహాన్ బేగం మాధవి కామ సంధ్యారాణి టీజీవో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ బానోత్ దస్రు శ్రీనివాసరావు ట్రెజరీ గెజిటెడ్ జిల్లా కార్యదర్శి మోదుగు వెంకటేశ్వరరావు ట్రెజరర్ సాగర్. వైరా డివిజనల్ ఏటీవో ప్రసన్నకుమార్ ఎల్లయ్య జ్యోతి స్వామి నరేష్ మధిర ఎస్ టి ఓ వెంకటేశ్వర్లు నేలకొండపల్లి ఎస్ టి ఓ హఫీజ్ చలపతి రావు రాంబాబు మరిపెడ కృష్ణకుమారి వినయ్ మహబూబాద్ శ్రీనివాస్ వెంకటాపురం ,ప్రసాద్ మంచిర్యాల , రాజా సాహెబ్ ., ఫోరం అధ్యక్షులు రుక్మారావు జిల్లా ఖజానా కార్యాలయం సిబ్బంది రవీంద్రబాబు నగేష్ అక్బర్ బాషా కృష్ణ ఇందిరా ట్రెజరీ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఎం వెంకటేశ్వర్లు మోహినుద్దీన్ కోలా వెంకటేశ్వర్లు ఏ సత్యనారాయణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ టి ఓ అశోక్ రెడ్డి వెంకటేశ్వరరావు విజయకుమార్ సార్ కుటుంబ సభ్యులు అదేవిధంగా మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని సన్మానించడం జరిగింది.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్



## రఘునాథపాలెం మండలంలో 92 శాతం సర్వే పూర్తి

### ఎంపీడీవో అశోక్ కుమార్

రఘునాథపాలెం డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలో ఇంటింటి కుటుంబ సర్వే 92 శాతం పూర్తయిందని ఎంపీడీవో అశోక్ కుమార్ ప్రభాతవార్తకు తెలిపారు. రఘునాథ్ పాలెం మండలంలో 17641 ఇండ్లను సర్వే చేయాల్సి ఉండగా,16111 ఇళ్లను సర్వే చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.. సర్వే సందర్భంగా లాక్ చేసిన ఇళ్లను గుర్తించడం జరిగిందని, వారి ఫోన్ నెంబర్లను గుర్తించి వాటిని కూడా సర్వే చేయనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో 132 బ్లాకులుగా,132 ఎన్ యు మారేటర్లు ఐదుగురు సూపర్వైజర్లతో పాటు 80 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లతో ఆన్లైన్ చేస్తున్నట్లు అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం నాటికి 100 పూర్తి చేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

## అధికారిని విధులకు ఆటంకం కల్పించిన ఇద్దరు విలేకులపై కేసు నమోదు

రఘునాథపాలెం, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఖమ్మం ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి అధికారికి విధులకు ఆటం కల్పించిన ఇద్దరు విలేకరులపై కేసు నమోదు చేసినట్లు రఘునాథపాలెం సిఐ ఉస్మాన్ షరీఫ్ ప్రభాతవార్తకు తెలిపారు. శనివారం వెంకటేశ్వర్లు, అశోక్ అనే వ్యక్తి తమ పత్రికకు 10వేల యాడ్ ఇవ్వాలని అధికారిని డిమాండ్ చేసినట్లు తెలిపారు. అధికారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఉత్సాహంగా ప్రజా పాలన విజయోత్సవ 2కె రన్

### జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సునీల్‌రెడ్డి

### సర్దార్ పటేల్ స్టేడియం నుండి జెడ్పీ సెంటర్ వరకు 2కె రన్

ఖమ్మం, డిసెంబర్ 1, ప్రభాతవార్త



ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అయిన సందర్భంగా ఆరోగ్యంపై అవగాహన కల్పించేలా ప్రజాపాలన విజయోత్సవ 2కె రన్ నిర్వహించడం జరిగిందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సునీల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం సర్దార్ పటేల్ స్టేడియం నుండి నిర్వహించిన 2కె రన్ ను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి జెండా ఊపి ప్రారంభించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు కలిసి జిల్లా పరిషత్ సెంటర్ వరకు 2కె రన్ ను ఉత్సాహంగా కొనసాగించారు.యువత, ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించేలా అవగాహన కల్పిస్తూ 2కె రన్ నిర్వహించడం జరిగిందని, నిత్యం తమ దైనందిన జీవితంలో ఎన్నో ఒత్తిడులకు గురి అవుతూ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయడం వలన ఎన్నో సమస్యలు ఎదురౌతున్నాయని ఎల్లప్పుడూ ధృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా ఆరోగ్య వ్యాయామాలు, ఆహార నియమాలు పాటించి వ్యక్తిగత శ్రద్ధ వహిస్తూ ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువతీ, యువకులు, ఉద్యోగులు, క్రీడాకారులు, పోలీసు, వివిధ శాఖల ఉద్యోగులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




## నేడు కాంగ్రెస్‌పార్టీ విస్తృతస్థాయి సమావేశం

*మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 01 :*



తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తైన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా నేడు మణుగూరు పట్టణంలోని హనుమాన్ ఫంక్షన్‌హాలు నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిధిగా కాంగ్రెస్‌పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆదివారం విలేకరులకు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బోనగిరి శివసైదులు, పట్టణ, మండల నాయకులు కూచిపూడి బాబు, తూపూడి శ్రీను, గుడిపూడి కోటేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, పాతూరి వెంకన్న, పాల్వంచ రాములు, చింతల కృష్ణ, కోర్లకుంట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

*మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 01 :*



ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ.. ప్రజల్లో అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యం కారణంగా చాపకింద నీరులా ఎయిడ్స్ వేగంగా వ్యాప్తి చెందుతుందన్నారు. చైతన్యమే ఔషధం-అంతమవ్వాలి రోగం అనే నినాదంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యూటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

*పినపాక ప్రభాతవార్త, డిసెంబర్ 1.*

టీఎస్ యూటిఎఫ్ మండల నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా మణుగూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా టీఎస్ యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎన్ కృష్ణ,జిల్లా కార్యదర్శి రాము హాజరయ్యారు. ఎన్నికల అధికారిగా మల్లెల సత్యనారాయణ వ్యవహరించారు. నూతన అధ్యక్షులుగా బాబురావు, కార్యదర్శిగా బాలసాని రాంబాబుతో కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణం చేశారు. మండలంలోని టీఎస్ యుటిఎఫ్ సభ్యులు హాజరయ్యారు.



## బీటీపీఎస్‌లో భూములు కోల్పోయినవారికి ఉద్యోగాలు ఇప్పించాం

### - సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి

*మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 01 :*



భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) నిర్మాణానికి సీపీఐ ఎనలేని కృషిచేసిందని, పవర్‌ప్లాంటు నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇప్పించామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆదివారం భీమరాజు కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బీటీపీఎస్ నిర్మాణంలో రెండు పంటలు పండే భూములను ఈ ప్రాంత ప్రజలు ఇచ్చేందుకు నిరాకరించగా.. వారిని అప్పటి ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లి ఒప్పించి, వారందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి సీపీఐ మరువలేని పోరాటాలు చేసిందని, అధికారంలో ఉన్నా లేకున్నా పేద ప్రజల పక్షాన పోరాడుతామని, రైతులు, కార్మిక, కర్షక వర్గాలకు అండగా నిలిచేది సీపీఐ పార్టీనే అని అన్నారు. సీపీఐ పార్టీ పుట్టి డిసెంబర్ 26నాటికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా సీపీఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు తోట రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బోనస్‌తో రైతుల కళ్ళల్లో వెల్లివిరిసిన ఆనందం

*అశ్వాపురం, డిసెంబర్ 01, ప్రభాతవార్త.*



వ్యవసాయమంటే దండగ కాదు పండుగ అని నిరూపించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, ప్రభుత్వం సన్నధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ చెల్లిస్తున్నందున రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తుందని ఉమ్మడి ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య అన్నారు. ఆదివారం బ్రహ్మయ్య మాట్లాడుతూ గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. 11 నెలల్లో రైతుల సంక్షేమానికి 54,280 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. వానాకాలం సీజన్‌లో సుమారు 67 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తెలంగాణ రైతాంగం పండించిందన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరణకు 8 వేల కేంద్రాలను ప్రారంభించ న్నా రు. ఇప్పటివరకు నాలుగున్నర లక్షల మంది రైతుల నుంచి సుమారు 26 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి రైతుల ఖాతాల్లో 5 వేల కోట్ల రూపాయలు జమ చేయటం జరిగిందని,వరి వేస్తే ఉరి అని గత ప్రభుత్వం రైతులను బెదిరించిందని,వరి వేస్తే ఉరి కాదు సిరి అని ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందన్నారు .

## ముంచుకొస్తున్న ఫంగల్ తుఫాన్ అన్నదాతలు బెంబేలు

*అశ్వాపురం, డిసెంబర్ 01, ప్రభాతవార్త.*



బంగాళాఖాతంలో ఏర్పడిన ఫంగస్ తుఫాన్ తో మండలంలో రెండు రోజులుగా మబ్బులు కమ్ముకొని చిరుజల్లులు పడుతుం డటంతో అన్నదాతలు బెంబేలెత్తుతున్నారు. మండలంలో వానాకాలం వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతుం డ టం తో రైతులు కలవరం చెందుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యాలకు రైతులు బలవుతూనే ఉన్నారు. మొండికుంట, మల్లెల మడుగు, రామచంద్రాపురం, నెల్లిపాక బంజర, బిజీ కొత్తూరు సమీపంలో కల్లాలలో ఆరబోసిన ధాన్యం తడవకుండా రక్షించుకునేందుకు రైతులు టార్పాలి న్లతో ఉరుకులు పరుగులు తీశారు. మరో రెండు రోజులపాటు రాష్ట్రంలో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

## సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ పెద్దకుట్ర

### మాజీ కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూత్రధారి

### ఆయన కనుసన్నల్లోనే అంతా జరుగుతుంది

### విద్య,వైద్యం కోసం వేల కోట్లు విడుదల చేసాం

### పినపాకను డ్రగ్స్,గంజాయి కేంద్రం గా మార్చారు

### పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు

*ప్రభాతవార్త, పినపాక నియోజకవర్గం.*



తెలంగాణ వ్యాప్తంగా సంక్షేమ గురుకులాలో వెలుగు చూస్తున్న ఫుడ్ పాయిజన్ ఘటనల వెనుక పెద్ద కుట్ర దాగుందని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఆదివారం మణుగూరు లోని ప్రజాభవన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన బి ఆర్ ఎస్ పాలన పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ గురుకులాల కార్యదర్శి గా పని చేసిన ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఫుడ్ పాయిజన్ ఘటనలలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే పాయం ఆరోపించారు. పసిపిల్లల ప్రాణాలను కూడా పణంగా పెట్టి ఇందిరమ్మ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని విద్యా వ్యవస్థ పటిష్టం కోసం వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న ప్రజా ప్రభుత్వం పై బురద చల్లాలి అని బి ఆర్ ఎస్ నాయకులు చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల కాస్మొటిక్ ఛార్జ్ లని ఒకేసారి 40 శాతానికి పెంచిన ఘనత సి ఎం రేవంత్ రెడ్డి కి మాత్రమే చెల్లిందని ఆయన పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా నాణ్యతా ప్రమాణాలు పెంచి విద్యా వ్యవస్థ లో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చిన ప్రజా ప్రభుత్వం పై భారీ కుట్రకు తెరలేపిన బి ఆర్ ఎస్ నేతలు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సారధ్యం లో చేస్తున్న కుటిల ప్రయత్నాలు త్వరలోనే ఆధారాలతో సహా బయట పడబోతున్నాయని పాయం స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ గురుకుల విద్య కోసం ఇప్పటికే 5 వేల కోట్లు కేటాయించిన ప్రజా ప్రభుత్వం 19 నియోజకవర్గాలలో వాటి నిర్మాణపనులను వేగవంతం చేసిందన్నారు. అదే తరహాలో ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటడ్ పాఠశాలల ఏర్పాటు అతి త్వరలో జరగబోతోంది అన్నారు. పినపాక నియోజక వర్గంలో గత పాలన మొత్తం గంజాయి,డ్రగ్స్ కి కేంద్రంగా మార్చటం కోసం పని చేసిందని పాయం ఆరోపించారు. నిధులు మంజూరు కాకుండానే శిలాఫలకాలు వేసి ప్రజల్ని మోసం చేసారని దుయ్యబట్టారు. ఏడాది పాలనలో ఇచ్చిన హామీలకు కట్టుబడి 6 సంక్షేమ పథకాల అమలుకు ప్రజా ప్రభుత్వం త్రికరణ శుద్ధి తో కట్టుబడి వ ఇచ్చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్,పట్టణ అధ్యక్షులు ,సైదులు, సామ శ్రీనివాసరెడ్డి, గుడుపూడి కోటేశ్వరరావు, గాండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన విజయోత్సవ దినోత్సవంను విజయవంతం చేయండి

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామనాథం

*పినపాక ప్రభాతవార్త, డిసెంబర్ 1.*

నేడు నిర్వహించే ప్రజా పాలన విజయోత్సవ దినోత్సవంను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఇ బయ్యారం లో గల పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలతో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం పక్కన జరగనున్న ప్రజాపాలన విజయోత్సవ దినోత్సవ వేడుకల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్యకర్తలకు,రైతులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం పూర్తి అయిన సందర్భంగా మండలంలో ఏర్పాటు చేస్తున్న ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొంటారని,ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, యువజన నాయకులు నవాతి శ్రీను,తోలేం అర్జున్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలన్నీ అమలు చేస్తాం..

# ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలోఎమ్మెల్యే కోరం

*ఇల్లందు, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తప్పనిసరిగా అమలు చేస్తామని ఎమ్మెల్యే కోరం కనకయ్య, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాల ఇంచార్జ్ సౌజన్య లు స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. హామీ ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500 లకే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం చేసిన దుబారా ఖర్చు వల్ల ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పడుతూ కూడా కూడా పథకాలను కొనసాగించడం జరుగుతున్నదని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా రూ. లక్ష వరకు రుణమాఫీ ప్రక్రియ పూర్తి అయ్యిందని తెలిపారు.



త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రుణమాఫీ చేసిన టిఆర్ఎస్ దాఖాలాలు లేవని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నదని విమర్శించారు. ప్రజలు వాటిని నమ్మే స్థితిలో లేరన్న విషయం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తి అవుతున్నందున ఈనెల 9వరకు ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని, కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరూ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు భాగస్వాములు కావాలని కోరారు. సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. ప్రజలు, వారి సంక్షేమం కోసం ఆలోచించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ప్రజల కోసం పని చేసేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ, నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, బోళ్ల సూర్యం, అజామ్, చిల్లా శ్రీనివాస్, గోచికొండ శ్రీదేవి, కౌన్సిలర్లు వారా రవి, అంకెపాక నవీన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# ఉర్సోత్సవం.. ఆధ్యాత్మికం.. సర్వమత సమ్మేళనం ..

## కన్నుల పండుగగా 22వ, ఉర్సు జులూస్

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

భిన్నత్వంలో ఏకత్వం గా.. సర్వమత సమ్మేళనంగా ఉర్సు వేడుకలు కనువిందు చేశాయి. శనివారం సాయంత్రం గందోత్సవంతో ప్రారంభమైన 22వ, హజరత్ నాగుల్ మీరా దుర్గా షరీఫ్ మోలాచాంద్ ఉర్సు వేడుకలు ఆదివారం జులూస్ తో మతసామరస్యం వెల్లి





విరిసింది.. శాంతికి ప్రతిరూపంగా భక్తజనం అంతా తెల్లని వస్త్రాలు ధరించి ఎంతో క్రమశిక్షణతో పట్టణంలోని హసేన్‌హుసేన్ నాల్ హైదర్ నుంచి సత్యనారాయణ పురం లోని దర్గాకు పవిత్ర సందళ్, నిషానీలను బగ్గీలతో ఎంతో క్రమశిక్షణతో ఊరేగింపుగా తీసుకువచ్చి సమర్పించారు. సందల్ ఊరేగింపులో భాగంగా భక్తజనం అంతా ఎంతో భక్తిశ్రద్ధలతో అడుగడుగున పవిత్ర జలాలతో స్వాగతం పలికారు. పట్టణం నుండి ప్రారంభమైన ఉర్సె షరీఫ్ ఉత్సవాలు ఆలయ మాలిక్ లు, భక్తులు, అయ్యప్ప మాలదారులు తీసుకొచ్చారు. ఊరేగింపు అనంతరం సత్యనారాయణ పురం దర్గా మాలిక్ లక్ష్మీనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉర్సు మహోత్సవంలో కుల మతాలకతీతంగా జిల్లా నుంచి కాకుండా ఉమ్మడి రాష్ట్రం తో పాటు ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. 22 సంవత్సరాలుగా ఇల్లందులో కొనసాగుతున్న హజరత్ ఖాసీం దుల్హా దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఇల్లందు పట్టణంలోని నెంబర్ 2 బస్తీలో వెలసి ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి తరువాత వచ్చే అమావాస్య రోజున నిర్వహించే ఈ ఉర్సు మహోత్సవం ప్రతి ఏటా భక్తజనం పెరుగుతూ వస్తున్నారు. గతంలో పట్టణానికే పరిమితమైన ఈ ఉర్సు ఉత్సవాలకు రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి భక్తులు పోటెత్తుతున్నారు. నమ్మి కొలిచిన వారి ఇంట కొంగుబంగారమై కోరికలు తీర్చే విధంగా హాజరత్ నాగుల్ మీరా దర్గా షరీఫ్ విరాజిల్లుతుందని భక్తులు పేర్కొంటున్నారు. భక్తులకై ప్రత్యేక ఏర్పాట్లు.. ఉర్సు వేడుకలకు రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు వస్తుండడంతో సత్యనారాయణపురం దర్గాలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉర్సు వేడుకల సందర్భంగా భక్తుల కోసం అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం ప్రత్యేక పూజలు అనంతరం ఖవ్వాలి ఎంతగానో



ఆకట్టుకుంది. వేలాదిగా తరలివచ్చిన భక్తజనంతో సత్యనారాయణపురం అటవీ ప్రాంతమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. ఉర్సు వేడుకలకు పోలీసుల భారీ బందోబస్తు.... ఉర్సు వేడుకల్లో భాగంగా భారీగా తరలివచ్చిన భక్తజనంకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, జులూస్ లో ట్రాఫిక్ అంతరాయం కాకుండా ఇల్లందు డిఎస్పి చంద్రబాబు నేతృత్వంలో సిఐ బత్తుల సత్యనారాయణ బందోబస్తును నిర్వహించారు.

## నూతన జీఎం ను సన్మానించిన ఏఐటీయూసీ

*ఇల్లందు టౌన్, ప్రభాతవార్త:*

ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ నాయకులు ఇల్లందు ఏరియా నూతనంగా పదవి భాద్యతలు చేపట్టిన జీఎం వీసం కృష్ణయ్యను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎఐటియుసి ప్రతినిధి బృందం జిఎంను శాలువా పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఎఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య ,బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ ,బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ ,పలు అంశాలపై జీఎం గారితో చర్చించారు. నూతన జెకె ఓసి ప్రాజెక్టును త్వరగతిన ప్రారంభించాలని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని విన్నవించినట్లు పేర్కొన్నారు. జీఎం గారు సానుకూలంగా



స్పందించారని త్వరగతిన అన్ని సమస్యలు పరిష్కరించుటకు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్,బ్రాంచి సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు, ఫిట్ కార్యదర్శులు కె సుందర్, లచ్చిరామ్, షేక్ సర్వర్ జీ వీరన్న,సామల శ్రీనివాస్,దాట్ల వేంకటేశ్వర్లు, పి యుగేందర్, రవీ కుమార్ ,జక్కుల శ్రీనివాస్ ,తిరుపతి, ఇబ్రహీం,పేరుగు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### ప్రభుత్వం నిర్దేశించిన పనులన్నీ పూర్తి చేస్తాం: చైర్మన్



*ఇల్లందు, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

ప్రభుత్వం నిర్దేశించిన పనులన్నీ పూర్తి చేస్తామని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా ఆదివారం మొదటిరోజు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వివిధ వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణలో ప్రజలందరూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీకాంత్, మేనేజర్ అంకుషావలి, కౌన్సిలర్లు, శానిటరీ సిబ్బంది, అధికారులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఇల్లందు ఏరియా నూతన జియం గా భాద్యతలు స్వీకరించిన కృష్ణయ్య

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*



ఇల్లందు ఏరియా నూతన జి.యంగా విసం కృష్ణయ్య సతిసమేతంగా తన చాంబర్లో వెదపండితులతో పూజ కార్యక్రమాలు నిర్వహించి భాద్యతలు స్వీకరించినారు అనంతరం ఏరియా ఉన్నతాధికారులతో మరియు ఉద్యోగులతో పరిచయ కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు ఏరియా రాబోయే కాలంలో ఒసిల ద్వారా బోగ్గును వెలికితీసి 202425 సం,,రానికి గాను సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించి బొగ్గు ఉత్పత్తి చేస్తామని అలాగే ఏరియా లోని అన్ని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కారానికి కృషి చేస్తానని అలాగే ఇల్లందు ఏరియాలో నూతన బొగ్గు బావులుతీసి ఇల్లందు పుట్టినిల్లు కు పూర్వవైభవం తెస్తానని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో ఎస్.ఓ.టు. జి.యం బొల్లం వెంకటేశ్వర్లు,జి.యం.ఆఫీసు అధికారులు,ఏరియా అధికారులు,గుర్తింపు సంఘం నాయకులు,ప్రతినిద్య సంఘం నాయకులు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

*టేకులపల్లి , ప్రభాత వార్త:*



ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా ఆదివారం టేకులపల్లి హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీల్లో ఎన్ గీత ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అజ్మీర జగన్, పాఠశాల హెచ్ఎం మెరుగు శ్రీనివాస్, ఉపాధ్యాయులు మంద బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 5న సత్తుపల్లి కి నలుగురు మంత్రులు

## మెగా ఫుడ్ పార్క్ ప్రారంభోత్సవం ప్రజా పాలన విజయోత్సవ బహిరంగ సభ



*సత్తుపల్లి డిసెంబర్ 1 ప్రభాతవార్త*

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదికాలం దిగ్విజయంగా పూర్తయిన సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల భారీ బహిరంగ సభ నిర్వహించడానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సన్నాహాలు ఏర్పాటు చేస్తున్నారు సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో 200ఎకరాల్లో నిర్మించిన మెగా ఫుడ్ పార్క్ ప్రాంగణంలో ప్రజా పాలనప్రజా విజయోత్సవ బహిరంగ సభ గతంలో మునిపెన్నడూ కానీ విని ఎరగనటువంటి భారీ స్థాయిలో జనాన్ని సమీకరించి ఈ బహిరంగ సభ నిర్వహించ తలపెట్టినట్లు దీనికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మాట్టారాగమయి దయ నందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు ఆదివారం సాయంత్రం జరిగిన సత్తుపల్లి ఏం సూర్ పెనుబల్లి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పిలుపునిచ్చారు ఐదో తారీకు నిర్వహించ తలపెట్టిన ఈ ప్రజా పాలన విజయోత్సవ భారీ ర్యాలీ మెగా ఫుడ్ పార్క్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఐటీ శాఖ మంత్రి దుద్దెళ్ళ శ్రీధర్ బాబు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు ఈ ప్రజా విజయోత్సవ బహిరంగ సభకు హాజరవుతున్నారని ఎమ్మెల్యే దంపతులు వివరించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది పాలనలో రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు దశలవారీగా నెరవేర్చుకుంటూ ప్రజలు మెచ్చే విధంగా పరిపాలన సాగిస్తున్న ఈ రాష్ట్రాన్ని రానున్న కాలంలో మరింత ముందుకు తీసుకెళ్లాలని ప్రజల్ని కోరుకుంటూ ఈ ప్రజా విజయోత్సవ బహిరంగ సభ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానందులు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు పట్టణ పార్టీ అధ్యక్షుడు గాదే చెన్నారావు వెల్దిజగన్మోహన్రావు కొత్తగూడెం ఐఎన్టీయూసీ ఏరియా జనరల్ సెక్రెటరీ నరుకుల్లా అప్పారావు కమల్ భాష కౌన్సిలర్ కంటే నాగలక్ష్మి బుక్క కృష్ణవేణి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు

# విద్యార్థులు పోటీతత్వంను అలవర్చుకోవాలి





*కామేపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*

విద్యార్థులు పోటీతత్వంను అలవర్చుకోవాలని ఎంఇవో జి.వెంకట్ కోరారు.విద్యారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా విద్యార్థులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో పునరుత్పాదక ఇంధన వనరులు అనే అంశంపై మండల స్థాయిలో మండల కేంద్రంలోనిరైతు వేదికలో ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు.మండల పరిధిలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు విరివిగా పోటీల్లో పాల్గొన్నారు.పోటీల్లోకామేపల్లి ఉన్నత పాఠశాలకు చెందన ఎస్.డి పర్వీన్ ప్రథమ బహుమతి,ఎంజెపల్లికి చెందిన ఎస్.కీర్తన ద్వితీయ,పొన్నెకల్లు ఉన్నత పాఠశాల విద్యార్థి మాలోత్ అరవింద్,గోవింద్రాల పాఠశాలకు చెందిన విద్యార్థిని యోజన తృతీయ బహుమతిని పొందారు.విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన అనంతరం ఎంఇవో గుగులోత్ వెంకట్ మాట్లాడారు. విజేతలను అభినందించారు.వారి ప్రతిభను ప్రశంసించారు.పునరుత్పాదక ఇంధన వనరులు,ప్రజా పాలన విజయోత్సవాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ద.´ ం´మ్మ , ం´ వే ం ష్ , క´ వ ం ల్´ , సత్యం,ఉప్పలయ్య,జ్యోతి,మాధవి,నాగలక్ష్మి,వర లక్ష్మి, సిఆర్పి మోహన్,సిసివో శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కొరకు దరఖాస్తులు స్వీకరణ తహశీల్దార్ సిహెచ్ సుధాకర్


*కామేపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*



కామేపల్లి మండల పరిధిలోని ముచ్చర్ల,పింజరమడుగు గ్రామాల్లో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లను కేటాయించుటకు అర్హులైన వారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తహశీల్ధార్ సిహెచ్ సుధాకర్ ఆదివారం తెలిపారు. సోమవారం నుండి శుక్రవారం వరకు దరఖాస్తులను స్థానిక గ్రామ పంచాయితీ కార్యదర్శులకు గాని మండల రెవిన్యూ కార్యాలయంలో గాని సమర్పించవచ్చునన్నారు.ఖమ్మం ఆర్డీవో ఆదేశాల మేరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు.దరఖాస్తు పత్రంకు తెల్లరేషన్ కార్డు,పాస్ ఫోటో,ఆధార్డ్ జిరాక్స్లను జతపర్చాలని ఆయన కోరారు.ఈ సదవకాశంను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఐటిడిఏ అధికారులు గిరిజన రైతులకు వ్యవసాయ పరికరాలు అందజేయాలి

*కామేపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*



ఐటిడిఏ అధికారులు,ప్రభుత్వం గిరిజన సన్న,చిన్నకారు రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలను అందజేయాలని కామేపల్లి కాంగ్రెస్ నాయకులు,మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య ఆదివారం కోరారు.ఐటిడిఏ అధికారులు వ య వ సా య ´ ం పనిముట్లు,ట్రాక్టర్లు,మోటార్లు వంటివి అందజేయకపోవడంతో గిరిజన రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు.ఇప్పటికైనా ఈ విషయంను సంబంధిత అధికారులు పరిశీలించి వ్యవసాయ పరికరాలు అందజేయాలని,రైతుల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని కోరారు.పలు యూనిట్లను కూడా అందజేయాలని అన్నారు.ఈ విషయమై ప్రజా ప్రతినిధులు కూడా చొరవ తీసుకోవాలన్నారు.గిరిజనుల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## రైతు పండుగ విజయం పట్ల తుమ్మలకు పిసిసి చీఫ్ అభినందనలు

*దమ్మపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*



ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మహబూబ్నగర్లో జరిగిన రైతు పండుగ కార్యక్రమం విజయవంతం పట్ల తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అభినందించారు. ఆదివారం హైదరాబాద్లోని తుమ్మల నివాసంలో ఆయనను కలుసుకొని పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. వ్యవసాయ మంత్రి తుమ్మల స్వయంగా ఏర్పాట్లను పరిశీలిస్తూ స్టాల్స్ ఏర్పాటుతో పాటు రైతాంగంకు ఆధునిక సాగు పద్ధతులు యంత్రీకరణపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాలు ఎంతో ప్రయోజకరంగా ఉన్నాయని అన్నారు. బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీపై, రైతు భరోసాపై యావత్ తెలంగాణకు స్పష్టత ఇచ్చారని పేర్కొన్నారు. రేవంత్ పాలనలో రైతు రాజ్యంగా మారిందని ఇలాంటి తరుణంలో వ్యవసాయ శాఖ మంత్రిగా తుమ్మల లాంటి ఆదర్శ రైతుబిడ్డ ఉండటం ఎంతో సంతోషకరంగా ఉందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాగా తుమ్మల పిసిసి చీఫ్ను శాలువాతో సత్కరించి స్వాగతించారు.

## గుమ్మడవల్లిలో రైతుల ఆందోళన రోడ్డుపై బైఠాయించి నిరసన



*అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో రైతులు ఆదివారం రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల కురిసన భారీ వర్షాలకు పెద్దవాగు ప్రాజెక్టు తెగిపోవడంతో నీళ్ళు లేక ఖాళీగా ఉందని ఉన్న నీళ్ళలో కొందరు దొంగచాటుగా వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. తమ నీళ్ళు మాకే ఇవ్వాలని అంటూ రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. పెదవాగు ప్రాజెక్టు రిజర్వాయర్ భూముల్లో అక్రమంగా వ్యవసాయ పనులు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని లోతట్టు ఆక్రమణలు తొలగించేంత వరకూ ఆందోళన చేస్తామని అన్నారు.

## చెత్తను తొలగిస్తాం....పొగను నివారిస్తాం

*కామేపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*

కొమ్మినేపల్లి కొండారెడ్డి స్మశాన వాటిక సమీపంలో నివశిస్తున్న కొత్త కాలనీ,ఎస్సి కాలనీ మహిళలు డంపింగ్ యార్డ్వలన అసౌకర్యంకు గురికాకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపిడివో,కొమ్మినేపల్లి స్పెషల్ ఆఫీసర్ జి.రవీందర్,స్థానిక పంచాయితీ కార్యదర్శి శంకర్ స్పష్టం చేశారు.చెత్తతో చస్తున్నాం...జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సమస్యను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ మహిళలు,కాలనీ వాసులు ఆందోళన నిర్వహించడంతో వారు స్పందించారు.పంచాయితీ ట్రాక్టర్ డోజర్తో ఆదివారం చెత్తను సిబ్బందితో తొలగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెత్తను పూర్తిగా తొలగిస్తాం....పొగను నివారిస్తాం అన్నారు.అవసరమైతే డంపింగ్ యార్డ్ను మరో చోటుకు మార్చేందుకు కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు..ఈ విషయాన్ని గమనించి తమకు కాలనీ వాసులు సహకరించాలని కోరారు.

# గ్యారంటీలు అమలయ్యేంత వరకు పోరాటం

## ప్రజాసమస్యల పరిష్కార ఏజెండాగా మహాసభలు

*కారేపల్లి డిసెంబర్ 1 ప్రభాతవార్త:*

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలయ్యేంతవరకు పోరాటం ఆగదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం అన్నారు. ఆదివారం కారేపల్లిలో రేగళ్ల మంగయ్య ఆధ్యక్షతన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం నిర్వహించారు ఈసమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ అధికారంలోకి రావటానికి కాంగ్రెస్ ప్రజలకు అనేక హామీలిచ్చిందని, వాటి అమలులో నిబంధనలంటూ లబ్ధిదారుల సంఖ్యను తగ్గించే ఎత్తుగడులు వేస్తున్నారని విమర్శించారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ అని దానిని కుటుంబానికి రూ. 2లక్షలు చేసిందని, రైతు భరోసా రూ.15 పెంచినా రెండు పంటకాలాలు



అవుతున్నా పైకం జాడలేదన్నారు. మహిళలకు రూ. 2500, ఇందిరమ్మ ఇండ్లు ప్రకటనలకే పరిమితం అయిందన్నారు. సింగరేణి మండలానికి సాగునీటి వసతికి సీతారామ ప్రాజెక్టు తోపాటు అంతర్గత వనర్కులెన బుగ్గవాగు, కోటిలింగాల, నాగరాజు కట్టు, పులివాగు ద్వారా నీళ్లు అందించవచ్చాన్నారు. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. అధిక జనాభ, ఎక్కువ విస్తీర్ణం గల సింగరేణి మండలంలో ప్రజలకు వైద్యం అందుబాటులో లేదన్నారు. కారేపల్లి పీహెచ్‌సీని కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)గా మార్చాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని వదిలి కార్పొరేట్ సేవలో తరిస్తుందన్నారు. అవినీతిపర్కుడెన ఆదాని కాపాడటానికి అంతర్జాతీయంగా లాబీ చేస్తుందని విమర్శించారు. దేశంలో సీపీఐ(ఎం) స్పష్టమైన రాజకీయ విధానంతో ముందుకు పోతుందన్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే ఏజెండాగా శాఖ నుండి జాతీయ మహాసభలు నిర్వహిస్తుందన్నారు. ఈనెల 11న వైరా డివిజన్ మహాసభ కొణిజర్ల మండల సింగరాయపాలెంలో నిర్వహిస్తున్నట్లు దానిని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, గుర్రం వెంకటేశ్వర్లు, బానోత్ బన్సీలాల్, యనమగండ్ల రవి, సూరబాక ధనమ్మ, కే.ఉమావతి, పోతర్ల నాగయ్య, ముండ్ల ఏకాంబరం, భూక్యా లక్ష్మన్, కల్తి రామచంద్రయ్య, కేసగాని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం వైరా డివిజన్ మహాసభలను జయప్రదం చేయండి.

*కొణిజర్ల డిసెంబర్ 01 ప్రభాత వార్త :*

ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న సిపిఎం పార్టీ వైరా డివిజన్ మహాసభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని లక్ష్మీపురం తీగల బంజర తదితర గ్రామాలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. డిసెంబర్ 11న సిపిఎం వైరా డివిజన్ మహాసభ మండల పరిధిలో సింగరాయపాలెం గ్రామంలో జరుగుతుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే ఎర్రజెండా పార్టీ సిపిఎం మహాసభల విజయవంతం కోసం



అందరూ సహకరించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు పోరాటాలు నిర్వహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారెంటీలు హామీలు ఇచ్చి ప్రభుత్వం వచ్చి సంవత్సరం అవుతున్న పూర్తి శాల అమలు చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులకు ప్రజలు అండగా నిలబడి హక్కులను సాధించుకోవడానికి సమస్యల పరిష్కారానికి కలిసి రావాలని కోరారు. లక్ష్మీపురం తీగల బంజర గ్రామాల్లో ఇంటింటి సిపిఎం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ సుంకర సుధాకర్ గ్రామ నాయకులు చింతపల్లి ప్రసాద్, కట్టా రాంబాబు, భూనోత్ హరిచంద్, కావూరి సత్యనారాయణ షేక్ మహబూబాబాద్, ధరావత్ నంద్యా నాయక్, జట్ల రవి కుమార్, రెడ్డి నరసింహారావు, అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ హామీలు కొండంత అమలు గోరంత

*వైరా, డిసెంబర్01,ప్రభాతవార్త:*

రైతు సంక్షేమానికి కొండంత హామీలు ఇచ్చి అమలు గోరంత చేయకుండా రైతుపండుగ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడంతో రైతులను నిరాశ పరిచిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా సిపిఎం కార్యాలయంలో వైరా స్టడీ సర్కిల్, మహిళా శాఖ సభ్యులు సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవ రైతు పండుగ సభలో రైతులందరికి రుణమాఫీ, రెండు పంటలకు ఎకరాకు రూ.15వేలు చొప్పున నిధులు విడుదల చేస్తారనికుంటే ప్రభుత్వం మొండిచెయ్యి అని



రాంబాబు అన్నారు. ఇక కౌలు రైతులు, ఉపాధి కూలీల భరోసాకు అతీగతీ లేదని అన్నారు. అభివృద్ధి జరగాలంటే రైతులు నష్టపోవాలని, ఎకరాకు రూ. 20లక్షలు పరిహారం లగచర్ల రైతులకు ఇస్తామని ముఖ్యమంత్రి రైతు పండగ సభలో చెపనపడం తీవ్ర ఆక్షేపణయం అన్నారు. భూమికి బదులు భూమి ఇవ్వాలని, లేకపోతే 2013 భూసేకరణ చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి భూసేకరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, తోట నాగేశ్వరరావు, పారుపల్లి చంద్రశేఖర్‌బాబు, పట్టణ కమిటీ సభ్యులు తోట కృష్ణవేని, శాఖ కార్యదర్శి కంసాని మల్లికాంబ, తోట పద్మా, నారికొండ అమరేంద్ర, వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ వైరా ఆధ్వర్యంలో విస్తృత సేవలు

*వైరా, డిసెంబర్01,ప్రభాతవార్త:*

ఒక వ్యక్తిగా చేసే సేవల కన్నా సంఘటితంగా, సముదాయంగా క్లబ్ ఆధ్వర్యంలో చేసే సేవలు ఎక్కువ మందికి చేయవచ్చని లయన్స్‌క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన స్థానిక సాయిబాబా మందిరం నందు జరిగిన జనరల్‌బాడీ సమావేశం నందు ఆయన పాల్గొని మాట్లాడుతూ క్లబ్ సేవా కార్యక్రమాలు ఇంకా విస్తరించాలని క్లబ్ సభ్యులందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లికి చెందిన బిటెక్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థినికి లాప్టాప్‌ను అందజేసిన అనంతరం రెండు కిడ్నీలు దెబ్బతిని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ ట్రీట్మెంట్ తీసుకుంటున్న పెదరాంపురంకు చెందిన ఆటో కార్మికుడు నాగుల్‌మీరాకు రూ.12500ల మందులు నిమిత్తం క్లబ్ సభ్యుల సహకారంతో అందజేయగా, నూతనంగా క్లబ్‌లో చేరిన సభ్యులకు అందజేసిన



కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ యు.శ్యామ్‌బాబు, రీజన్ చైర్మన్ డి.పూర్ణచంద్రరావు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ జాయింట్స్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్, క్లబ్ కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ప్రారంభమైన టీడీపీ సభ్యత్వ నమోదు



*కారేపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవా*

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ఆదివారం ప్రారంభమైంది. వైరా నియోజకవర్గ బాధ్యులు చలపతిరావు నేతృత్వంలో మండల నాయకులు పోలూరి రామారావు పలువురికి సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పార్టీ కార్యకర్తల్లో బలంగా ఉందని, వాటి నిజం చేసే దిశగా మరొకసారి భారీగా సభ్యత్వాలు నమోదు చేయాలని జాతీయ నాయకత్వం పిలుపునిచ్చిందన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని కాపాడుకునేందుకు త్వరలో అధినాయకత్వం ప్రణాళికలు చేపట్టబోతుందన్నారు. మండల వ్యాప్తంగా భారీగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పని చేసిందని రాబోయే ఎన్నికలలో మరొకసారి ప్రజలకు సేవ చేసేందుకు సిద్ధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మురళి, రామారావు, తరుణ్, మహేష్, మణికంత తదితరులు పాల్గొన్నారు.

## తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడిగా బచ్చలి

*కారేపల్లి డిసెంబర్ 1 ప్రభాత వార్త*



సింగరేణి మండల పరిధిలోని చీమలపాడు గ్రామానికి చెందిన బచ్చల వెంకటేశ్వర్లు తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడిగా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంగా జరిగిన ఆదివాసి మహాసభలో రాష్ట్ర నాయకత్వం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆదివాసి సమస్యలపై శక్తివంతం లేకుండా పోరాడతానన్నారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర నాయకత్వానికి, సింగరేణి మండలం ఆదివాసి నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు

## అయ్యప్ప స్వామికి ఘనంగా అభిషేకాలు....

*కారేపల్లి,డిసెంబర్ 1 ప్రభాతవా*

క్తారేపల్లిలోని శ్రీరామ డైరీ ఫార్మ్ లో అయ్యప్ప స్వామి మాలదారులకు భెల్ కంపెనీ ఉద్యోగి గుగులోత్ రవి ఆధ్వర్యంలో ఆదివారం మహాబిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ఘనంగా పూజలు చేసిన



అనంతరం గుగులోత్ రవిరాధ దంపతులు అయ్యప్ప స్వామి విగ్రహానికి పండ్ల రసాలు, కుంకుమ, విభూది, పసుపుతో అభిషేకాలు జరిపారు. పూజారి తిరుమల చార్యుల పర్యవేక్షణలో అయ్యప్ప భజనలు కీర్తనలతో ప్రాంగణం సందడిగా మారింది. అనంతరం అయ్యప్ప స్వాములకు మహాభిక్ష కార్యక్రమాన్ని గూగులోత్ రవి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు గొడుగు శ్రీను, కేశగాని బాలకృష్ణ, బోళ్ల కుమారస్వామి, జంగ వెంకటేశ్వర్లు, మేకల సతీష్, బాలు, స్వాములు, నాయకులుఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, గోపాల్ నాయక్, ఎన్సై రాజారాం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేంసూర్ ఏపీఎంపై కలెక్టర్ సీరియస్

## దళారి ముఠాకు

## కొమ్ముగాస్తున్నాడని ఆరోపణలు

సత్తుపల్లి డిసెంబర్ 1 ప్రభాత వార్త



ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని యాడ్లోకి వచ్చి దళారి ముఠా అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి తిరిగి ఇట్టి ధాన్యాన్ని బినామీ రైతులు పేరుతో కేంద్రాలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు రావడంతో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మిల్ కాన్ సీరియస్ గా ఉన్నట్టు తెలిసింది ఈ అక్రమాలు ఏంసూరు మండలం దుద్దుపూడి భీమవరం ఐకెపి కేంద్రాల్లో ఓ రైతు స్వయంగా తన అవసరం నిమిత్తం బస్తా 1600 రూపాయలు చొప్పున 400 బస్తాలు వ్యాపారస్తులు క్లియర్ గా చెప్తున్నాడు ఇట్టి ధాన్యాన్ని తిరిగి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీలోలోడ్ చేసుకొని వెళ్తున్న విషయాన్ని సత్తుపల్లి ఏం సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు దృష్టికి రైతులు తీసుకెళ్లడం జరిగింది. విషయం తెలుసుకున్న ఏఎంసీ చైర్మన్ అట్టి లారీని నిలుపుదల చేసి ఏంసూరు ఏపీఎం శ్రీనివాస్ కు అప్ప చెప్పడం జరిగింది ఇప్పుడు వరకు ఇది బాగానే ఉంది తర్వాత ఏం జరిగిందోతెలుసుకుందాం రైతుల ఫిర్యాదు మేరకు గత నెల 25వ తారీఖున ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు లారీని పట్టుకొని అందులోని 400 బస్తాల ధాన్యాన్ని ఏపీఎం శ్రీనివాస్ కు స్వాధీనం చేయడం జరిగింది తెల్లవారేసరికి దాన్యం మొత్తం మాయమై ఒక లారీ మాత్రమే మిగిలింది మరి ధాన్యం ఏమైనట్టు ఏపీఎం మాత్రం రాత్రి రాత్రి రైతులు తీసుకెళ్లారు ధాన్యాన్ని అంటున్నారు ఈ ధాన్యం మొత్తం దుద్దుపూడి చెందిన రైతు ఎనిమిది ఎకరాల్లో 400 బస్తాలు దిగుబడి వచ్చిందని బస్తాకు 1600 రూపాయలతో చొప్పున వ్యాపారస్తులు విక్రయించానని బాహాటంగా చెబుతున్నాడు మరి లారీలో ధాన్యాన్ని రైతులు ఎలా తీసుకెళ్లారు అని ఏపీ ఎం అంటున్నారు ఈ అధికారి మాట పొంతన ఎలా ఉంది ఎలా నమ్మాలి ఈ విషయంలో దళారి ముఠా ఎనక ఏపీఎం శ్రీనివాస్ హస్తం ఉందని స్పష్టంగా కనిపిస్తుందని రైతులు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానందు ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబుల దృష్టికి తీసుకెళ్లడంతో ఈ విషయాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజుముల్ ఖాన్ కు జరిగిన విషయాన్ని తెలియ చేశారు గత నెల26న ఖమ్మం ఎపిడి నూరుద్దీన్ విచారణగా వచ్చి తూతు మంత్రంగా జరిపి వెళ్లారని ఎమ్మెల్యే ఏఎంసీ చైర్మన్ ల దృష్టికి రైతులు తీసుకె వెళ్ళటంతో ఈ విషయాన్ని వీరు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో కలెక్టర్ సీరియస్ అయి కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేంద్ర గౌడ్ ను ఆదేశించడంతో ఆర్డీవో ఏంసూరు మండలంలోని దుద్దుపూడి భీమవరం ఐకెపి కేంద్రాల్లో విచారించి పట్టుకున్న లారీల్లో ధాన్యం మాయమైన విషయంపై సమగ్ర విచారణ జరిపి జిల్లా కలెక్టర్ కు నివేదిక పంపినట్లు ఆర్డీవో రాజేంద్ర గౌడ్ ప్రభాతవార్తకు చెప్పారు

# ఆదివాసి గిరిజనులకు అందరికీ ఇల్లు ఇవ్వాలి: దండు

సత్తుపల్లి డిసెంబరు 1 ప్రభాతవార్త



.......... ఆదివాసి గిరిజనులకు ఇల్లు లేనిప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ హర్షం వ్యక్తం చేశారు సత్తుపల్లి మండలం చెరుకుపల్లి పంచాయతీ తుమ్మల నగర్ గ్రామంలో ఆదివారం జరిగిన ఆదివాసీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన పేద ఆదివాసీలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న జరిగిన బహిరంగ సభలో ప్రకటించారని దీనికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తరపున ఆదివాసి గిరిజనుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు ప్రకటించిన విధంగా గిరిజనుల అనేక గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా ఇల్లు లేక ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ గుడిసెల్లో గుడారాల్లో తలదాచుకుని జీవనం సాగిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో గిరిజనుల ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయా ప్రాంతాల్లో స్థానిక ఎమ్మెల్యేలు సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద జోక్యం చేసుకొని సత్తుపల్లి నియోజకవర్గం లో కూడా గిరిజన ప్రాంతాలలో ఇల్లు లేని గుడిసె వాసులకు ప్రతి ఒక్కరికి ఇల్లు ఇచ్చి వారిని ఆదుకోవాలని దండు ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు ముఖ్యంగా చెరుకుపల్లి పంచాయతీలో తుమ్మల నగర్ వాసులు గత పాతిక సంవత్సరాలుగా గుడిసెల్లో ఉంటున్నారని వారందరికీ ఇల్లు ఇవ్వాలని అదేవిధంగా ఏంసూరు మండలం ఎర్రగుంటపాడు యానాది లు వారు కూడా ఇల్లు లేక ఉన్న ఇల్లు ఎప్పుడు కూలిపోతాయి తెలియక బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారని వారికి అందరికీ ఇల్లు ఇవ్వాలని సిపిఐ పక్షాన విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో సిపిఐ మండల కమిటీ సభ్యులు తాటి వీరభద్రం గడ్డం కృష్ణయ్య తాటి రాజులు ధారబోయిన రాజు తాటి రాజమ్మ తాటి కుమారి గడ్డం లక్ష్మి కుమారి ధారబోయిన రాజమ్మ కురుసంభద్రమ్మ రాధ తాటి రాధా తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

పెనుబల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త




పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని టిఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు డిమాండ్ చేశారు. టిఎస్ యూటిఎఫ్ పెనుబల్లి మండల 11వ మహాసభలో మండల అధ్యక్షులు జట్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఒక డిఏ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని, మిగతా డిఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి వివి. రామారావు మాట్లాడుతూ త్వరలో జరగబోయే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని, అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎ. నర్సి రెడ్డిని తిరిగి ఎన్నికయ్యేలా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, వి. తిరుపతిరావు, ఎస్‌హెచ్. ప్రసాద్, కె. రంగబాబు, హనుమంతు, కె. శ్రీనివాసరావు, టి. మురళీకృష్ణ, ఆర్. నాగేశ్వరరావు, సిహెచ్ శ్రీనివాస్, జి. రవికుమార్, ఎస్. పుల్లారావు, సీహెచ్. శ్రీలత, పి. చెన్నమ్మ, ఎస్. రేణుక, వి. రాజేశ్వరి, జి. ఆంజనేయులు, టి.జయ, ఎం. రాము, టి. రమేష్, దావూద్ పాషా, లోహిత్, అజయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడం హేయమైన చర్య

పెనుబల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త



రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడం హేయమైన చర్య అని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు అన్నారు. ఆదివారం స్థానిక చలమాల సూర్యనారాయణ భవన్‌లో మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటి సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీజన్ ప్రారంభంలోనే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ అయితే రైతులకు పెట్టుబడి వెసులుబాటు కలుగుతుందన్నారు. రాష్ట్రంలో ఫుడ్‌పాయిజన్ ఘటనపై మొండి వైఖరి అవలంబిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు తడికమళ్ళ చిరంజీవి, కండే సత్యం, మిట్టపల్లి నాగమణి, నల్లమల అరుణ్‌ప్రతాప్, చలమాల నరసింహారావు, చిమట విశ్వనాథం, చిలకా రామచంద్రుడు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

# ఉత్సాహంగా ఆర్టీసీలో వనభోజనాలు ...



.. సత్తుపల్లి డిసెంబర్ 1 ప్రభాతవార్త .

. సత్తుపల్లి డిపోలో ఆదివారం ఆర్టీసీ ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులతో వనభోజనాల కార్యక్రమం ఉల్లాసంగా ఉత్సాహంగా సాగింది. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్నార్ ఆదేశానుసారం కార్తీకమాసం సందర్భంగా కార్మికులు ఆటవిడుపు కోసం ఉద్యోగుల పాటు వారి సతీమణి లను సైతం వనభోజనాల కార్యక్రమాలు పాల్గొని విధంగా ప్రోత్సహించడంతో ఆదివారంసత్తుపల్లి డిపోలో సందడిగా డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో వనభోజనాల కార్యక్రమం సాగింది. మహిళలకు, పురుషులకు వేరువేరుగా ఆటల పోటీలు నిర్వహించారు. మహిళలకు లెమన్ స్పూన్, బెలూన్ ఫిల్లింగ్, కుర్చీ ఆట లు ఆడించి గెలుపొందిన వారికి బహుమతులు బహుకరించారు. అదేవిధంగా పురుషులకు కబడ్డీ, రన్నింగ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు బహుకరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ నిత్యం ప్రజలతో మమేకమై విధులలో బిజీగా ఉండే కార్మికుల ఆటవిడుపు కోసం వనభోజనాల కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్మికులందరూ చాలా సంతోషకరంగా ఉల్లాసంగా ఉత్సాహంగా ఆటల పోటీలలో పాల్గొని వనభోజనాలు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గంగారంలో ఎయిడ్స్ పై ర్యాలీ

సత్తుపల్లి డిసెంబర్ 1 ప్రభాత వార్త

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ అవినాష్ ఆధ్వర్యంలో ఆదివారం ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు ప్రమాద భరితమైనటువంటి ఎయిడ్స్ మహమ్మారి నుండి కాపాడటానికి అందరూ ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా డాక్టరు అవినాష్ పిలుపునిచ్చారు గంగారంలోని రోడ్డుకి ఇరువైపులా ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఎయిడ్స్ మహమ్మారి సమాజం నుండి పారతోలాలని నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు

# భగవద్గీత శ్లోకాల పోటీల్లో బాల భారతి విద్యార్థులకు బహుమతులు



తల్లాడ, డిసెంబర్ 01, ప్రభాతవార్త

ఖమ్మంలో విశ్వహిందుపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి భగవద్గీత శ్లోకాల పోటీల్లో తల్లాడ బాల భారతి విద్యాలయం విద్యార్థులు ప్రథమ, తృతీయ బహుమతులు సాధించారు. సబ్ జూనియర్స్ విభాగంలో టి. క్రిషిత ప్రథమ బహుమతి సాధించగా, కె.నవ్యశ్రీ తృతీయ బహుమతి సాధించగా, జూనియర్స్‌లో కె. హేమాన్విత, కీర్తన ప్రథమ బహుమతి సాధించడం పట్ల కెఎస్ఎం కళాశాల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ కోటగిరి శ్రావణి, ఉపాధ్యాయురాలు సునీతలు విజేతలను అభినందించారు.

# భట్టు నాగేశ్వరరావు ను అభినందించిన ఎంపీ ఈటెల రాజేందర్

కామేపల్లి, డిసెంబర్ 1 ప్రభా త వార్త

బిజెపి నేత, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ బిజెపి గిరిజన మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి భట్టు నాగేశ్వరరావు కు టెలికం అడ్వైజర్ కమిటీ సభ్యులుగా నియామక పత్ర అందజేసి ఆదివారం అభినందించారు. శాలువా కప్పి సత్కరించారు. టి ఏ సి సభ్యులు గా సేవచేసే అవకాశాన్ని కల్పించిన బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర బోగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ,కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్, కేంద్ర టెలి కమ్యూనికేషన్ మంత్రి సింధియా,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్,గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ కోశాధికారి



వెంకన్నలకు భట్టు నాగేశ్వరరావు కృతజ్ఞతలు ఈ సందర్భంగా తెలియజేశారు. కాగా బట్టు నాగేశ్వరరావు ఎంపీ ఈటెల రాజేందర్ ను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈటల రాజేందర్ నాగేశ్వరావును ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే స్వభావం గల సేవకుడు నాగేశ్వరావు అని అన్నారు. భారతీయ జనతా పార్టీలో పనిచేసే బహుజనులందరికి మంచి అవకాశాలు లభిస్తాయని అదే సందర్భంలో నాగేశ్వరావు పార్లమెంట్ ఎన్నికల్లో తండా తండాలు తిరిగి కష్టపడి పని చేసినందుకే ఈరోజు ఇంతటి అవకాశం లభించిందని జిల్లాలో నాయకులందరూ నాగేశ్వరావు లాగానే పని చేయాలని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తరఫున జాతీయ కోశాధికారి వెంకన్న ఎంపీ ఈటెలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి,బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకురాలు సునీత నాయక్, శామీర్ పేట్ గుబడీ తండా నాయకులు, సంతోష్ బాబా నాయక్,యువ నాయకులు నర్సింగ్ రావు, నరేందర్, రాఘవేందర్, సాయి మల్లికార్జున్ బిజెపి సీనియర్ నాయకులు, లవంగా శ్రీకాంత్, సోషల్ మీడియా వెంకటేష్, భట్టు సూర్యం,నవీన్, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతి అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం కావాలి

కామేపల్లి, డిసెంబర్ 1ప్రభాత వార్త :

కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ,నిరుద్యోగ భృతి అమలుపై ఇంతవరకు నోరు ఇప్పడం లేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సిద్ధం కావాలనీ డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ డిమాండ్ చేశారు. కామేపల్లి మండల కేంద్రంలోని గుండా బిక్షమ రెడ్డి భవన్ లో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డి.వై.యఫ్.ఐ) కామేపల్లి మండల కమిటీ సమావేశం మండల డేగల రాంబాబు అధ్యక్షతన ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావోస్తున్న నిరుద్యోగులకు,యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని,అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని ఆయన తెలిపారు.కానీ అరకొరగానే ఉద్యోగాలను భర్తీ చేశారని, నిరుద్యోగ భృతి అమలుకు గత కేసీఆర్ ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం నోరువిప్పడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి నిరుద్యోగ యువతను నిలువునా మోసం చేశారని ఆయన అన్నారు.వెంటనే కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చే య ా ల నీ , లే ని ఎ క ్ ం ల ో నిరుద్యోగులను,యువతను ఐక్యం చేసి పోరాటాలకు సిద్ధం అవుతామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల నాయకులు నవీన్,రాము, రవి,ఉపేందర్,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ దంపతుల హత్యోదంతంలో కీలకంగా మారిన 'సెల్‌ఫోన్'

## -బైక్ పై వచ్చిన అనుమానిత వ్యక్తి కోసం పోలీసులు గాలింపు

నేలకొండపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా తీవ్ర సంచలనం కల్గి ంచిన నేలకొండపల్లి గ్రామంలో జరిగిన వృద్ధ దంపతుల ధారుణ హత్యోదంతం పై పోలీసు అధికారులు ధర్యాప్తు ముమ్మరంగా సాగిస్తోన్నారు. ఈ జంట హత్యలకు సంభందించి సెల్‌ఫోన్ ఒకటి పోలీసులకు కీలకంగా లభించడంతో సదరు సెల్‌ఫోన్‌ను ద్విచక్ర వాహనం పై వచ్చి రొడ్డు ప్రక్కన చెత్తలో పడవేసి వెళ్ళిన వ్యక్తి సిసిపుటేజ్‌లు పోలీసులకు లభించాయి. వృద్ధ దంపతుల హత్య కేసులో సదరు వ్యక్తిని పోలీసులు అనుమానితుడిగా భావిస్తోన్నారు. ఈ మేరకు సదరు అనుమానిత వ్యక్తి (సిసిపుటేజ్) చిత్రాన్ని పోలీసులు ఆదివారం బహిర్గతం



చేసారు. ఈ అనుమానిత వ్యక్తికి సంభందించిన వివరాలు, బైక్ వివరాలు తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని పోలీసుశాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసుశాఖ ప్రకటించింది. అంతేకాక, మండల కేంద్రమైన నేలకొండపల్లిలో పోలీసులు ఇంటింటికి తిరిగి విచారణ చేస్తున్నారు. ఏయే ఇళ్ళలల్లో ఎవ్వరు అద్దెకు ఉంటున్నారు, ఎక్కడ నుంచి వచ్చారు, ఎంతకాలం నుంచి అద్దెకు ఉంటున్నారు, సెల్‌ఫోన్ నెంబర్‌లు తదితర వివరాలు పోలీసులు సేకరిస్తున్నారు. అలాగే, నేలకొండపల్లి గ్రామం లోని పలు దుకాణాలలో ఉన్న సిసిపుటేజ్‌లను కూడా పోలీసులు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. నేలకొండపల్లి పరిసర గ్రామాలలో కూడా పోలీసులు విచారణ జరుపుతున్నారు. పోలీసులు బృందాలుగా ఏర్పాటై ఈ హత్య కేసు ఉదంతంను పరిష్కరించే దిశలో వేగవంతంగా ధర్యాప్తు చేస్తున్నారు. ఈ ధారణ హత్యోదంతం మండలం వ్యాప్తంగా చర్చనీయంగా మారింది. ఎక్కడ ఏఇద్దరు కలిసినా ఈ హత్యోదంతం పైననే చర్చించుకోవడం కన్పించింది. ఈ హత్యోదంతంకు బాధ్యులైన దుండగులను పోలీసులు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

# 3న జరిగే దివ్యాంగుల వేడుకలను జయప్రదం చేయండి

నేలకొండపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

ప్రపంచ వికలాంగుల దినోత్సవంను పురస్కరిం చుకుని ఈ నెల 3వ తేదీన నేలకొండపల్లి నందు జరుగనున్న దివ్యాంగుల దినోత్సవం వేడకలను జయప్రదం చేయాలని బి.టి.డి జేఏసి ఛైర్మన్ పివి చలమయ్య పిలుపు నిచ్చారు. ఆదివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ నేలకొండపల్లి లోని దివ్యాంగుల ఆత్మగౌరవ భవనం నందు దివ్యాంగుల దినోత్సవం వేడుకలను జరుపనున్నట్లు ఆయన చెప్పారు. దివ్యాంగులకు ఆటల, పాటల పోటీలు నిర్వహించి బహుమతులను అందచేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జరిగే సమావేశంలో దివా ్యంగుల అభివృద్ధి, సంక్షేమం కోసం పలు తీర్మానాలు చేయనున్నట్లు ఆయన చెప్పారు. దివ్యాంగులకు చేతికర్రలు, సంకల కర్రలు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ దివ్యాంగుల దినోత్సవం వేడుకలలో అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన



కోరారు. ఈ కార్యక్రమంలో బి.టి.డి జేఏసి గౌరవ సలహాదారుడు గడిపూడి భాస్కరరావు, ప్రతినిధులు బాబు, వెంకట్, నాగలక్ష్మీ, రమాదేవి, వెంకటేశ్వర్లు, ప్రకాష్, నాగేశ్వరరావు, లక్ష్మయ్య, నర్రా కోటేశ్వరరావు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# అయ్యప్ప స్వాము ల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



కామేపల్లి, డిసెంబర్ 1 ప్రభాత వార్త :

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం స్థానిక రామాలయం లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఇరుముడి కార్యక్రమం సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత 40 రోజుల నుండి ఎంతో నిష్టతో, కఠినమైన నియమాలతో దీక్ష చేపట్టి ఇరుముడి కట్టుకున్న బానోత్ వీరన్న గురుస్వామి, జక్కంపూడి ఉపేందర్ గురు స్వామి, బాదావత్ నాగరాజ్ స్వామి, భూక్య రవి స్వామి, దాదాపు 40 మంది అయ్యప్ప స్వాముల శబరి యాత్ర ప్రశాంతంగా జరగాలని, కోరుకుంటున్నట్లుగా తెలిపారు. తమిళనాడులో కురుస్తున్న భారీ వర్షాలను జాగ్రత్తగా గమనించి, అందరూ ఎట్టి పరిస్థితులలో కూడా అందరూఒకే చోట ఉండేటట్లుగా కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహ నాయక్, మేకల మల్లికార్జున రావు, గుంటుపల్లి వెంకట్రావు, శీలం పుల్లయ్య భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్ , దిండిగల శబరి నాథ్, అల్లిక బక్కయ్య, గుగులోత్ కిషన్, మొగిలి ముత్తిలింగం, పాల్గొన్నారు.

# ముగిసిన కార్తీక మాస ఉత్సవాలు

కామేపల్లి, డిసెంబర్ 1 ప్రభాత వార్త :



కామేపల్లి మండల పరిధిలోని వివిధ శివాలయాల్లో కార్తీక మాస మహోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో ముగిశా యి. ఈ కామేపల్లి బాల త్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయంలో శివునికి అత్యంత ప్రీతి మాత్రమేనా కార్తీకమాసం పునస్కరించుకొని గత నెల రోజులు గా శివునికి నిత్య పూజలు తోపాటు ఏకాదశ రుద్రాభిషేకం, పంచావ ృతాభిషేకాలు, భగవన్నామ సంకీర్తనలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. నెలరోజులుగా ఓం నమశ్శివాయ అంటూ భగవన్నామ స్మరణతో మారుమోగాయి. అదే విధంగా పండితాపురంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం,ఊట్కూరు శివాలయాల్లో కార్తిక మాసం ఉత్సవాలువైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గోట్టుపర్తి శివాజీ,సాయి, రామకృష్ణ,బుజ్జయ్య, తుంగతుర్తి ప్రసాద్,భక్త పాల్గొన్నారు.

# నేటి మంత్రి పొంగులేటి పర్యటన

నేలకొండపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

ఈ నెల 2వ తేదీన నేలకొండపల్లి మండంలలో ౹ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనను జయప్రద ం చేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు పిలుపు నిచ్చారు. ఆదివారం మాట్లాడుతూ 2వ తేదీ సాయంత్రం గంటలు 4-30నిమిషాల నుంచి సాయంత్రం గంటలు 6-30 నిమిషాల వరకు మండలం లోని గువ్వలగూడెం, కొత్తకొత్తూరు, బైరవుని పల్లి, రాయగూడెం, మంగాపురంతండా గ్రామాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించి సిసిరోడ్ల నిర్మాణాలకు శంఖుస్థాపన చేస్తారని ఆయన చెప్పారు. అలాగే, కొత్తకొత్తూరు గ్రామంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పంపిణీ చేస్తారని ఆయన చెప్పారు.

# వైభవంగా విశ్వబ్రాహ్మణ వనసమారాధన

## -ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
## -ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే డా.తెల్లం, భద్రాద్రి దేవస్థానం ఈవో రమాదేవి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం కార్తీక వనసమారాధన మహోత్సవం ఆదివారం పట్టణ శివారు ప్రాంతమైన మేడువాయిలోని తోట నందు అధ్యక్షుడు అనుగోజు నరసింహాచారి అధ్యక్షతన వైభవంగా జరిగింది. ఈ మహోత్సవంలో కులబాంధవులు అందరూ ఒక్కచోట కలిసిన శుభసందర్భంలో ఆత్మీయ పలకరింపులు చేసుకున్నారు. చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, ఆటల పోటీలు ఆకట్టుకున్నాయి. కాగా భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్.రమాదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరికి కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. ముందుగా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ... తల్లి గర్భం నుంచి బిడ్డను తీసేందుకు వాడే కత్తుల దగ్గర నుంచి మనిషి మరణించిన తరువాత సమాధికి తవ్వే గడ్డపారా,పారల వరకు, రైతన్న వ్యవసాయం చేసేందుకు వాడే నాగలి వంటివి తయారు చేసేవి విశ్వబ్రాహ్మణులేనని, సమాజంలో విశ్వబ్రాహ్మణుల పాత్ర ప్రధానమైనదని కొనియాడారు. విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి అనునిత్యం పాటుపడతానని అన్నారు. అనంతరం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మాట్లాడుతూ ... కులబాంధవులను అందరిని ఒక్కచోట కలుసుకోవడం, ఆత్మీయంగా పలకరించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు కాపర్తి వెంకటాచారి, గౌరవ అధ్యక్షులు రామోజు రాముడు, అనుగోజు నాగభూషణం, కడియం రామాచారి, దేవదుల రమణ, మొగడా హరినాథ్, గౌరవ సలహాసభ్యులు ముందూరి సత్యనారాయణ, మహాదేవ సత్యనారాయణ, పూసల కృష్ణమాచారి, అనసూరి చలపతి, పట్టణ ప్రధాన కార్యదర్శి పెందోట సత్యనారాయణ, కోశాధికారి శ్రీరాముల త్రివిక్రమాచారి, కార్యనిర్వహణాధ్యక్షులు దార్ల బ్రహ్మానందాచార్య, ఉపాధ్యక్షులు చిట్టిమోజు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు చలపాక మధు, గుంటముక్కల భరత్‌కుమార్,ఇల్లా సత్యనారాయణ, బొద్దోజు శ్రీను, పెదపాటి వరబాబు, పట్టణ బీఆర్ఎస్ కన్వీనర్ ఆకోజు సునీల్‌కుమార్, ప్రముఖ కవి, తాతోలు దుర్గాచారి, స్వర్ణకార సంఘం, బులియన్ మర్చంట్ భద్రాచలం అధ్యక్షుడు ఇజ్జాడ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 01 :

మండల కేంద్రంలోని గుట్టమల్లారం ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి రైతువేదిక వరకు గ్రావెల్‌రోడ్డు పనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం శంకుస్థాపన చేసి ప్రారంభించారు. రైతు పండుగ కార్యక్రమం సందర్భంగా రైతు వేదికకు వెళ్లే రోడ్డు మార్గం అస్తవ్యస్తంగా ఉండడాన్ని గమనించి 24గంటల్లోనే నూతన గ్రావెల్ రోడ్డు శాంక్షన్‌చేసి పనులకు శ్రీకారం చుట్టడంపట్ల వ్యవసాయశాఖ అధికారులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీ తాతారావు, మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణరావు, కాంగ్రెస్‌పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు పీర్నాకి నవీన్, మండల మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లి లో ఘోర రోడ్డు ప్రమాదం

## గుర్తుతెలియని వాహనం ఢీ
## ఇద్దరు మృతి
## క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి డిసెంబర్ 1 ప్రభాతవార్త

సత్తుపల్లి మండలంలో ఆదివారం ఉదయం గుర్తు తెలియని వాహనం డీ కొట్టడంతో రోడ్డు ప్రమాదం లో ఇద్దరు మృతి చెందిన సంఘటన జరిగింది పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సత్తుపల్లి కిష్టారం గ్రామాల సమీపంలో సింగరేణి వద్ద ద్విచక్ర వాహనంపై తిరుపతి దైవదర్శనానికి వెళ్తున్న ఓ కుటుంబాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో వాహనంపై వెళ్తున్న బాలుడు యశ్వత (4) అక్కడకక్కడే మృతిచెందగా తండ్రి రాజు తీవ్ర గాయాలయ్యాయి మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన ఈ కుటుంబం దైవదర్శనానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా సింగరేణి మహాలక్ష్మి క్యాంపు కార్యాలయానికి సమీపానికి రాగానే గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది రాజుకు తీవ్ర గాయాలు అవటంతో ఆయన్ను కుటుంబీకులను సత్తుపల్లి ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాస్పటల్ కెళ్ళి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఎమ్మెల్యే దంపతులు సూచించారు అదేవిధంగా సింగరేణి సమీపంలోనే మరో రోడ్డు ప్రమాదం లో కల్లూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన గొల్లమండల రామకృష్ణ ప్రమాదంలో మృతి చెందాడు ఆదివారం సత్తుపల్లి కిష్టారం గ్రామాల సమీపంలో సింగరేణి ప్రాంతం వద్ద జరిగిన ఈ రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృత్యువాత గురాటంతో జగనాథపురం మరియు నారాయణపురం గ్రామాల్లో మృతుల కుటుంబాల్లో విషాద ఛాయలో అలముకున్నాయి ఈ ప్రమాదాల్లో తల్లి కూతురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు ఎస్సై పి రఘు మృతదేహాలను పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నారు



# వసతి గృహంలోని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

## -లక్ష్మీనగరంలోని ఆశ్రమ పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్సీ తాత మధు,రేగా, ఏనుగుల రాకేష్‌రెడ్డి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపుతుందని ఎమ్మెల్సీ తాత మధుసూదన్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్‌రెడ్డిలతో కలిసి ఆదివారం లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఏకలవ్య మోడల్ స్కూల్ రేగుబల్లి



1 బాలికల ఆశ్రమ పాఠశాలను వారు సందర్శించి విద్యార్థులకు అందుతున్న వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ బృందం మాట్లాడుతూ ... రాజీషంలో విద్యామంత్రి లేక విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, హాస్టల్‌లో నాణ్యమైన భోజన సౌకర్యాలు, పరిసరాల పరిశుభ్రత లోపించిందని, అనేక మంది విద్యార్థులు, రోగాల భారిన పడి ఇబ్బందులకు గురవుతున్నారని వారు దుయ్యబట్టారు. కలుషిత ఆహారం,



కలుషితమైన నీరు త్రాగడం వల్ల విద్యార్థులు అనారోగ్యం పాలు అవుతున్నారని వారు దుయ్యబట్టారు. కేసీఆర్ నాయకత్వంలో గత ప్రభుత్వం, విద్య, ఉద్యోగ అవకాశాలు మెరుగు పరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించిందని తక్షణమే హాస్టల్ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో వంటగది, స్టోర్‌రూమ్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మానె రామకృష్ణ, కణితి రాముడు, యం.డీ జానిపాషా, కొత్తూరి సీతారామారావు, బొల్లి వెంకట్‌రావు, దామెర్ల శ్రీనివాస్, కొత్త మల్లేశ్వరరావు, లంకా శివ, మడకం భూపతిరావు, జుంజూరి జైసింహా, జిలకర గంగరాజు, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# అన్ని వార్డులలో బీఆర్ఎస్‌ను తిరిగి బలోపేతం చేయాలి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

బీఆర్ఎస్ పార్టీని అన్ని వార్డులలో తిరిగి బలోపేతం చేయాలని, ప్రజా సమస్యలపై వార్డుల వారిగా అధ్యయనం చేసి పోరాటాలు నిర్వహించాలని ఆ పార్టీ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డిలు పిలుపునిచ్చారు. ఆదివారం చర్ల మండల బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం ముగించుకొని తిరుగు ప్రయాణంలో భద్రాచలంలో మండల నాయకులు కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల నాయకులు అయినాల రామకృష్ణ, అంబటి కర్ర కృష్ణ,సీనియర్ నాయకులు పడిసిరి శ్రీనివాస్, ప్రదీప్, కొండవీటి థామస్, బద్ది బాబి, అనిల్ కుమార్, జైలో ప్రసాద్ తదితరులు ఉన్నారు.



# నేడు రేపు సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో ఎమ్మెల్యే పర్యటన

### గ్రామాల్లో సిసి రోడ్లకు శంకుస్థాపన లు

*సత్తుపల్లి డిసెంబర్ 1 ప్రభావత వార్త*

సత్తుపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు సోమా మంగళవారాల్లో శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇన్చార్జి ఆదివారం పత్రికలకు తెలిపారు సత్తుపల్లి ఏంసూరు మండలాల్లో సోమ మంగళవారాల్లో ఈ దిగువ తెలిపిన గ్రామాల్లో సీసీ రోడ్లకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయచేతులు మీదుగా శంకుస్థాపనలో చేయనున్నారు సోమవారం మండలంలోని గంగారం గ్రామంలో ఉదయం 9 గంటలకు సిసి రోడ్డు 10 గంటలకు కృష్ణాపురం లో సిసి రోడ్డు సత్యం పేటలో 11 గంటలకు సిసి రోడ్డు గౌరు గూడెం లో 12 గంటలకు సిసి



రోడ్లకు మరియు ఎంసూరు మండలంలో ఒంటిగంటకు సీసీ రోడ్డు మర్లపాడు లో రెండు గంటలకు సీసీ రోడ్డు వెంకటాపురంలో మూడు గంటలకు సిసి రోడ్డు లింగపాలెం లో నాలుగు గంటలకు సిసి రోడ్లను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ భూమి పూజ క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తెలిపారు అదేవిధంగా రెండో రోజు మంగళవారం ఏంసూరు మండలం కుంచు పరిధిలో ఉదయం 9:30 గంటలకు సిసి రోడ్డు నాయకులగూడెంలో ఉదయం 10:30 గంటలకు సిసి రోడ్డు బీరపల్లిలో 11:30 గంటలకు సిసి రోడ్డు అడిసర్ల పాడు లో 12 గంటలకు సి సి రోడ్డు రాయుడుపాలెంలో రెండు గంటలకు సీసీ రోడ్డు రాజుగూడెంలో మూడు గంటలకు సిసి రోడ్డు సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామంలో నాలుగు గంటలకు అంగన్వాడి బిల్డింగులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు శంకుస్థాపనలు చేయనున్నారు పైన తెలిపిన గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటనకు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై జయప్రదం చేయాలని కార్యాలయం ఇన్చార్జి కోరుతున్నారు

# బీపీ పేషెంట్లు చలికాలంలో అప్రమత్తంగా ఉండాలి

### బీపీ షుగర్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలి.

*.బోనకల్: ప్రభాతవార్త,,*

మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాష్ రావు జ్ఞాపకార్థం ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించే బీపీ షుగర్ కంటి ప్రత్యేక వైద్య క్యాంపు 51వ క్యాంప్ ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. 100 మంది పేషెంట్లకు ప్రముఖ జనరల్ వైద్య నిపుణులు టి పవన్ కుమార్, డి సాయికుమార్ లు వైద్య సేవలు అందించగా, బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, కాంగ్రెస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ గుగులోత్ రమేష్, ఆర్ఎంపిడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, మైనార్టీల గ్రామీణ వైద్యుల జిల్లా అధ్యక్షులు షేక్ హుసేన్, సంఘం జిల్లా నాయకులు కొంగర గోపి ల చేతుల మీదుగా మందులను పంపిణీ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ టి పవన్ కుమార్ మాట్లాడుతూ.... ప్రస్తుత తరుణంలో హైబీపీ అనేది చాలా మందికి వస్తోందని,



ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వాళ్లకే వచ్చేదని తెలిపారు. కానీ ఇప్పుడు యుక్త వయస్సులో ఉన్నవారు కూడా హైబీపీ బారిన పడుతున్నారని తెలిపారు. ఇందుకు ఒత్తిడే ప్రధాన కారణమని తెలుస్తోందని పేర్కొన్నారు. దీని వల్ల చాలా మందికి గుండె జబ్బులతోపాటు హార్ట్ ఎటాక్‌లు వస్తున్నాయని అన్నారు. దీంతో యుక్త వయస్సులోనే ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. కనుక ఎవరికైనా హైబీపీ ఉంటే అసలు నిర్లక్ష్యం చేయకూడదదని తెలియజేశారు. ఈ సీజన్‌లో రక్త ప్రసరణ సరిగ్గా ఉండదని, ఫలితంగా హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు . కనుక చలి కాలంలో ప్రతి ఒక్కరూ తమ గుండె ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా రోజూ ఉదయం యోగా చేయాలని , అలాగే శ్వాస వ్యాయామాలపై దృష్టి సారించాలని సూచించారు. మరి ముఖ్యంగా ప్రాణాయామం చేయాల్సి ఉంటుందని తెలిపారు. రోజువారి ఆహారంలో మనం ఉప్పును తింటుంటామని, కానీ బీపీ ఉన్నవారు అసలు ఉప్పును మానేయడమే మంచిదని సూచించారు. లేదంటే రాక్ సాల్ట్ లేదా పింక్ సాల్ట్ వాడాలని తెలిపారు. హైబీపీ ఉన్నవారు మద్యం సేవించడం మానేయాలని , మద్యం వల్ల బీపీ పెరుగుతుందని తద్వారా ఇది బ్రెయిన్ స్ట్రోక్‌కు దారి తీస్తుంది హెచ్చరించారు. కనుక హైబీపీ ఉన్నవారు ఎట్టి పరిస్థితిలోనూ మద్యం సేవించకూడదని తెలిపారు.బరువు పెరగకుండా చూసుకుంటే బీపీ నియంత్రణలోనే ఉంటుందని, హైబీపీ ఉన్నవారు బరువు తగ్గే ప్రయత్నం చేయాలని కోరారు. చిన్నగా కాస్త బరువు పెరిగినా చాలు అది బీపీపై ప్రభావం చూపిస్తుందని, కనుక అధిక బరువును తగ్గించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో , సిపిఐ సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సిపిఐ నాయకులు ఏలూరి పూర్ణచంద్ర రావు, టిడిపి మండల నాయకులు బంధం రంగయ్య, దుగ్గి భద్రయ్య, క్యాంపు సహాయకులు యంగల గిరి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రజా విజయోత్సవాలు

*మధిర డిసెంబర్1 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఆదివారం మండలంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని అన్ని యాజమాన్యాలలోని పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మధిర పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఇఓ వై.ప్రభాకర్ హాజరై, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన సంవత్సర కాలంగా అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు విజయవంతంగా పూర్తిచేసిన సందర్భాన్ని పురస్కరించుకొని జరిగే



ఈ విజయోత్సవాలలో మనమందరం భాగస్వాములం కావాలని, డిసెంబరు 9 వరకు జరిగే విజయోత్సవాలను విజయవంతంగా ముగించాలని ఆకాంక్షించారు. ప్రజా విజయోత్సవంలో భాగంగా మండల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలుగా ఇంగ్లీష్ మీడియం విభాగం నుంచి ప్రథమ బహుమతి ఎన్ శిరీష, (ఎంజెపిటి గర్ల్స్, మధిర) ద్వితీయ డి కృష్ణ దీపిక, (శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్, ఆత్కూర్) తెలుగు మీడియం విభాగం లో ప్రథమ స్థానం కే.షైనీ సౌజన్య (జి హెచ్ ఎస్ సిరిపురం) ద్వితీయ జి వైష్ణవి, (జడ్పీజీహెచ్ఎస్ మధిర.) లో నిలిచారు.విజేతలకు బహుమతులను మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్, బాలికోన్నత పాఠశాల హెచ్ ఎమ్ హైమావతి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సింహ గర్జనకు తరలిన

*కామేపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :*

ఎస్సీ వర్గీకరణపై కేంద్రం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కామేపల్లి మండల నాయకులు అన్నారు. ఆదివారం హైదరాబాదులో నిర్వహించిన మాలల సింహ గర్జన కార్యక్రమానికి కావేపల్లి మండలం నుండి మాలలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో అంతోటి అచ్చయ్య, దొడ్డిగర్ల సుందరం, కన్నమాల వెంకటేశ్వర్లు, కన్నమాల రాంబాబు, ఏనూటి రామ నరసయ్య, కాళంగి చలమయ్య, ఎన్నమాల డా నియేలు , దోమల బాలశౌరి తదితరులు ఉన్నారు.

## 4 న ట్రైబల్ జాయింట్ ఫార్మింగ్ మహాజనసభ

## గిరిజనుల మధ్య తెరపడనున్న భూవివాదం



*సత్తుపల్లి డిసెంబర్ 1 ప్రభాతవార్త*

సత్తుపల్లి మండలం గంగారం ప్రాంతంలో గత కొంతకాలంగా గిరిజన రెండు వర్గాల మధ్య జరుగుతున్న ఉమ్మడి భూ వివాదాన్ని పరిష్కార దశలో భాగంగా ఈనెల 4వ తేదీన ట్రైబల్ జాయింట్ ఫార్మింగ్ కోఆపరేటివ్ సొసైటీ మహాజన సమావేశం గంగారం రైతు వేదిక వద్ద నిర్వహించి తలపెట్టినట్లు బేతపల్లి గంగారం పర్సన్ ఇన్చార్జి ఎస్ డి వి రామ్ రెడ్డి ఆదివారం పత్రికలకు తెలిపారు గంగారం గ్రామ సమీపంలో 50 మంది గిరిజనులకు దాదాపు 125 ఎకరాల భూమిని ఉమ్మడి ట్రైబల్ జాయింట్ ఫార్మింగ్ కోఆపరేటివ్ సొసైటీ పేరుతో సాగు చేసుకోవటానికి పూర్వం ప్రభుత్వం ఇచ్చింది ఈ సంఘంలో వారికి ఎన్నిక జరగ పోయేసరికి రెండు వర్గాలుగా ఏర్పడి ఈ ప్రాంతంలో ఉమ్మడి భూమిపై గిరిజనుల మధ్య వివాదం నెలకొని ఖమ్మం డిసిఓ వరకు వెళ్ళింది ఈ మేరకు ఖమ్మం డిసిఓ గంగాధర్ ఆదేశాల మేరకు ఉమ్మడి ఆస్తిగా ఉన్న భూమిలో వేసిన చెరుకు పంట కోతకు రావటంతో అట్టి పంట నష్టం జరగకుండా కోసి ఫ్యాక్టరీకి పంపి వచ్చిన డబ్బులను మహాజన సభలో సభ్యులు సూచన మేరకు పర్సన్ ఇన్చార్జి ఏరా డిసిసిబి బ్యాంకులో జమ చేసి సంఘం ఎన్నిక అయిన తర్వాత అట్టి డబ్బు వారికి ఇచ్చేటట్లు తదితర అంశాలను ఈ మహాజన సభలో సంఘ సభ్యుల మరియు అధికారులు సమక్షంలో చర్చించడం జరుగుతుందని ఈ సమావేశానికి సకాలంలో సంఘ సభ్యులు హాజరు అవ్వాలని పర్సన్ ఇన్చార్జి రామ్ రెడ్డి కోరుతున్నారు

## ఐకెపి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఏఎంసీ చైర్మన్.

*వేంసూర్.డిసెంబర్ 1 ప్రభాతవార్త.*



వేంసూర్ మండలంలో రామన్నపాలెం గ్రామంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఆదివారం తనిఖీ చేశారు.అనంతరం రైతులతో మాట్లాడుతూ సన్న రకం ధాన్యానికి కింటాకు రూ 2320 రూపాయలు చొప్పున అదనంగా కింటాకు 500 రూపాయలు బోనస్ రైతు ఖాతాలో నేరుగా జమ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని చైర్మన్ కోరారు.దళారీల బారిన పడి రైతులు తక్కువ రేటుకు అమ్ముకొని నష్టపోవద్దని ప్రభుత్వం రైతుకు అనుకూలమైనటువంటి ప్రదేశాల్లో సొసైటీలో మరియు ఐకెపి ల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కేంద్రాల్లోకి రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరకు లబ్ధి పొందాలని చైర్మన్ ఆనంద్ బాబు రైతులను కోరారు,అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రానికి రైతులందరూ ధాన్యాన్ని తీసుకువచ్చి వినియోగించుకునేలాగా ఐకెపి సిబ్బంది రైతులతో సహకరించాలని సిబ్బందికి చైర్మన్ ఆనంద్ బాబు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

గంగారంలో ఎయిడ్స్ పై ర్యాలీ సత్తుపల్లి డిసెంబర్ 1 ప్రభాత వార్త ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ అవినాష్ ఆధ్వర్యంలో ఆదివారం ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు ప్రమాద భరితమైనటువంటి ఎయిడ్స్ మహమ్మారి నుండి కాపాడటానికి అందరూ ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా డాక్టరు అవినాష్ పిలుపునిచ్చారు గంగారంలోని రోడ్డుకి ఇరువైపులా ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఎయిడ్స్ మహమ్మారి సమాజం నుండి పారతోలాలని నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు

# ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతీసేందుకే బీఆర్ఎస్ భారీ కుట్ర

## - వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



*జూలూరుపాడు, - ప్రభాతవార్త:*

రాష్ట్రంలో రోజు రోజుకు పెరుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు సంక్షేమ గురుకుల హాస్టల్స్ లో ఫుడ్ పాయిజన్ పేరుతో బీఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు భారీ కుట్ర కు తెరలేపారని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆరోపించారు ఆదివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో సంక్షేమ హాస్టళ్ల కార్యదర్శిగా ఆయన పని చేసిన విషయం అందరికీ తెలిసిందే ఈ క్రమంలో ఆయన అప్పట్లో ఫుడ్ కాంట్రాక్టు, వర్కర్స్ ను నామినేట్ పద్ధతిలో నియమించడం తో ప్రస్తుతం వాళ్లలో కొందరు ఇంకా ఆయన కంట్రోల్ లోనే ఉన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వా న్ని ఎదుర్కొలేని కుచ్చిత బుద్ధి గల బి ఆర్ ఎస్ నాయకులు వారి విష ప్రయోగాలను విద్యార్థులపై ప్రయోగించడం సిగ్గుచేటని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు ప్రాముఖ్యత ఇస్తూ సంక్షేమ హాస్టల్స్ లో డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచడం తో పేద విద్యార్థులలో విద్య పట్ల ప్రభుత్వ చర్యల పట్ల విశ్వసనీయత బాగా పెరగడాన్ని జీర్ణించుకోలేని దుర్మార్గులు విద్యార్థుల ఉసురు పోసుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రతిష్ఠతను దిగజార్చేందుకు విద్యార్థులలో ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు బిఆర్ఎస్, ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న భారీ కుట్ర లో భాగమే ఈ ఫుడ్ పాయిజన్ అని ఆరోపించారు . హాస్టల్ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాలని, అధికారులు రాజకీయ నాయకులు అందరం కలిసి వసతి గృహాలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేద్దామని అన్నారు. వైరా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులందరూ ఆయా మండలాలలోనీ వసతి గృహాలలో మరియు గురుకుల విద్యాలయాలను సైతం సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారిలో మనో ధైర్యాన్ని నింపాలని ఎమ్మెల్యే సూచించారు. హాస్టల్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్, దుద్దుకూరి మధు, ,వేల్పుల నరసింహారావు, మోదుగు రామకృష్ణ, నరిమినేని పుల్లారావు, కొలిపాక వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు

# మున్నూరు కాపు కులస్థులు ఐక్యంగా వుండాలి

## - రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



*పాల్వంచ, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:*

మున్నూరు కాపు కులస్థులు ఐక్యంగా వుండి, కులస్థుల అభివృద్ధి కోసం పాటుపడాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కార్తీక వన భోజన మహోత్సవం సందర్భంగా ఆదివారం కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని సుజాతనగర్‌లో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు వనభోజన మహోత్సవ సభలో కొత్వాల మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలని, మున్నూరు కాపు కులస్తులకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో వుండి, వారి సమస్యల పరిష్కారంలో తాను ముందుంటానన్నారు. కొత్వాలను సన్మానించిన మున్నూరు కాపు సంఘం ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కొత్వాల ను శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి శేఖర్, నాగేశ్వరరావు, చిన్న పండు, వివిధ పార్టీలకు చెందిన మున్నూరు కాపు నాయకులు, మున్నూరు కాపు కులస్థులు పాల్గొన్నారు.

--------------------------------

# ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు అందరు కృషి చేయాలి

## - ర్యాలీని ప్రారంభించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి



*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:*

ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు అందరు కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగ ఆదివారం ఓల్డ్ డిపో కొత్తగూడెం నుండి భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ వరకు ర్యాలీను జిల్లా




న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జి భానుమతి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఎయిడ్స్ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పాటించాలని తెలిపారు. యుక్త వయసు వారు సరైన అవగాహన లేకపోవడం వల్ల ఈ మహమ్మారి బారినపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఎయిడ్స్ సోకిన వారిని చులకనగ చూడవద్దని, వారి పట్ల వివక్ష చూపరాధని తెలిపారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన అవసరం అని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల ఏమైన అనుమానం ఉన్నట్లయితే తక్షణమే పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ యువత చెడు మార్గాలను ఎంచుకొని హెచ్ఐవి ఎయిడ్స్ బారిన పడుతున్నారని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి ఉన్నవారితో సహజీవనం, కలిసి ఉండటం, కలిసి భుజించడం వలన వ్యాధి రాదని, రక్త మార్పిడి, సూదులు, లైంగిక సంబంధాల వల్ల వ్యాధి సోకుతుందని తెలిపారు. డిస్టిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఎల్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ ఈ వ్యాధి పట్ల విద్యార్థులకు కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఎంతైన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ న్యాయవాది మెండు రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.